భూసమస్యల పరిష్కారానికే రైతు సదస్సులు

-మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్‌కుమార్

మొయినాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:

ప్రతి రైతు భూసమస్యల పరిష్కారాకే రైతు సదస్సులు ఏర్పాటుచేసినట్లు, ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్‌కుమార్ అన్నారు, మొయినాబాద్ మండలంలోని వెంకటాపూర్ గ్రామ నయాబ్ తహసీల్దార్ వినోద్‌కుమార్ బృందంతో, మున్సిపాలిటీలోని హిమాయత్‌నగర్‌లో ఎమ్మార్వో గౌతమ్‌కుమార్ ఆధ్వర్యంలో రైతు సదస్సులను ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో గత కొన్ని ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న భూసమస్యలకు చెక్ పెట్టేందుకు, భూభారతి రెవెన్యూచట్టం 2025 అవగాహన రైతులకు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క రైతు వారి సమస్యలను నేరుగా మీ గ్రామాల్లోకి వచ్చినప్పుడు తెలియజేయాలని, కొన్నిసమస్యలు అక్కడికక్కడే పరిష్కరింపబడతాయని, కొన్నిసమస్యలకు సమయంపట్టినా త్వరితగతిన పూర్తిచేస్తామని, రైతుసదస్సుల్లో వచ్చిన అర్జీలను ప్రత్యేకంగా స్వీకరించబడుతాయని తెలిపారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

-దౌల్తాబాద్ ఎస్సై రవిగౌడ్

దౌల్తాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:

రాజీమార్గమే రాజమార్గంగా భావించి కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని దౌల్తాబాద్ ఎస్సై రవిగౌడ్ శుక్రవారంరోజు ఒకప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, సంవత్సరాలతరబడి పరిష్కారంకోసం నిరీక్షిస్తున్న పలు కేసులలో కక్షిదారులైనటువంటి వారి కోసం శనివారంరోజు చేపట్టే జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. దౌల్తాబాద్ మండలంలోని పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదైనవారు రాజీ కావాలని భావిస్తే స్థానిక పోలీస్ స్టేషన్‌లో సంప్రతించాలని ఎస్సై తెలిపారు. ఈలోక్ అదాలత్‌లో కొట్లాటల కేసులు, భార్యాభర్తల కేసులు, అన్నదమ్ముల మధ్య పంచాయతీ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి మొదలగు కేసులను పరిష్కరించుకోవచ్చని, ఉచిత న్యాయసేవాసంస్థ ఆధ్వర్యంలో లోక్ అదాలత్‌ను నిర్వహించడం జరుగుతుందని, ఈ లోక్ అదాలత్‌ను దౌల్తాబాద్ మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై రవిగౌడ్ తెలిపారు.

బిజెపి బలోపేతానికి నూతన కార్యవర్గం కృషి చేయాలి: ఎంపి



ఎంపి ఈటల రాజేందర్‌ను కలిసిన పోచారం మున్సిపల్ బిజెపి నూతన కార్యవర్గ సభ్యులు

ఘట్‌కేసర్ రూరల్, జూన్ 13, ప్రభాతవార్త:

పోచారం మున్సిపల్ బిజెపి నూతన కమిటీ కార్యవర్గ సభ్యులందరు మున్సిపల్ అధ్యక్షుడు నానావత్ సురేశ్‌నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపి ఈటల రాజేందర్‌ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ నూతన కార్యవర్గసభ్యులుగా నియమితులైన వారికి ఎంపి శాలువాకప్పి సత్కరించారు. ఈసందర్భంగా ఎంపి మాట్లాడుతూ మున్సిపల్‌లో పార్టీ నాయకులు ప్రజల పక్షాన నిలిచి పార్టీ బలోపేతం కొరకు కృషిచేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు విక్రంరెడ్డి, జాతీయ గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యుడు బిక్కునాయక్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ గొంగళ్ల మహేశ్‌కురుమ, నాయకులు జి.బాలేశ్‌కురుమ, జి.రాజారమేశ్, పార్టీ మున్సిపల్ ఉపాధ్యక్షుడు మేకల చంద్రికారెడ్డి, వి.యాదగిరి, ఎం.కనకచారి, జి.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు సాయిరాజ్‌నాయక్, కె.మల్లేశ్, వెంకటేశ్, కార్యదర్శులు జి.వంశీకుమార్, ఇటుకల సరిత, నూతన్ మిశ్ర, బండారు రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీహరిని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

మంత్రి శ్రీహరిని సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

షాద్‌నగర్, జూన్ 13, ప్రభాతవార్త:

రాష్ట్ర మంత్రిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి శుక్రవారం మంత్రి శ్రీహరిని కలుసుకొని సన్మానించారు. ఈసందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఆయన కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పనిచేశారని గుర్తుచేశారు. ఇటీవల చేపట్టిన మంత్రివర్గ విస్తరణలో ఎమ్మెల్యే శ్రీహరికి క్రీడా, యువజన, మత్స్య, పశు సంవర్ధక, డెయిరీ శాఖలు కేటాయించడం పట్ల ఆయన హర్షం వ్యక్తంచేశారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన శ్రీహరి తనకు కేటాయించిన శాఖలలో పూర్తిస్థాయి అభివృద్ధి సాధించి మరింత ఉన్నతస్థితికి ఎదగాలని ఆకాంక్షించారు. ముదిరాజు ముద్దుబిడ్డగా పేరున్న శ్రీహరికి సామాజిక న్యాయం దక్కిందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీలో అందరికీ సమన్యాయం చేస్తున్నారని అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్, వ్యక్తిగత కార్యదర్శి శ్రీధర్‌గౌడ్ ఉన్నారు.

చేవెళ్ల మోడల్ పాఠశాలలో మౌలిక వసతులు

-అమెజాన్ సేవలు చిరస్మరణీయం: చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



పాఠశాలను పునఃప్రారంభిస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల, జూన్ 13, ప్రభాతవార్త:

చేవెళ్ల మోడల్ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించిన అమెజాన్ సంస్థ సేవలు చిరస్మరణీయమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గురు వారం చేవెళ్ల మోడల్ పాఠశాల, జూనియర్ కాలేజీలో అమెజాన్‌సంస్థ సుమారు కోటిరూపాయలతో మౌలికవసతు లను కల్పించి, పాఠశాలను, డైనింగ్‌హాల్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో అమెజాన్‌సంస్థ ప్రతినిధులు, విద్యాశాఖ ఆధికారి పురందాస్, మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ చిన్నప్పరెడ్డి, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్ పెంటయ్య, వైస్‌చైర్మన్ రాములు, చేవెళ్ల సహకార సంఘంచైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, చేవెళ్ల మాజీఎంపిపి విజయలక్ష్మీ, మాజీ వైస్‌ఎంపిపి శివప్రసాద్, చేవెళ్ల నియోజకవర్గ సీనియర్‌నాయకుడు సున్నపు వసంతం, మాజీ ఎంపిటిసి గుండాల రాములు, సీనియర్‌నాయకులు మర్పల్లి క్రిష్ణారెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, మున్సిపల్‌అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు పాండు, జెఎల్‌ఆర్, ఉరెళ్ల మాజీ సర్పంచ్ జాంగీర్, బిజెపి సీనియర్‌నాయకుడు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

100 ఫీట్ల రోడ్డు విస్తరణను 50 ఫీట్లకు కుదించాలి

-కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన గొల్లపల్లి ప్రజలు



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న గొల్లపల్లి గ్రామస్థులు

శంషాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:

శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని చిన్నగొల్లపల్లి, పెద్దగొల్లపల్లి వద్ద చేపట్టిన రోడ్డువిస్తరణ పనులను 100 ఫీట్లనుండి 50 ఫీట్లకు కుదించాలని ఆగ్రామప్రజలు శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమన్‌రావుకు శుక్ర వారం మెమోరాండం అందజేశారు. మండల కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు కొడిగంటి చంద్రరెడ్డి, గ్రామ మాజీసర్పంచ్ జిట్టే సిద్ధులు ఆధ్వర్యంలో గ్రామస్థులు కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై కిషన్‌గూడ నుండి పెద్ద గోల్కొండ అవుటర్ రింగ్‌రోడ్డు ఎగ్జిట్ 15 వరకు రోడ్డును 100 అడుగుల వరకు విస్తరిస్తున్నారని వారు తెలిపారు. చిన్నగొల్లపల్లి పెద్దగొల్లపల్లి గ్రామాలు ఉన్నచోట ప్రస్తుతం 20అడుగుల రోడ్డుమాత్రమే ఉన్నదని దానిని 40 లేదా 50అడుగుల వరకు విస్తరించాలని వారు కోరారు. గతంలోనే తమ గ్రామస్థులు ఎయిర్‌పోర్ట్ నిర్మాణంలో పెద్ద ఎత్తున భూములు కోల్పోయారని వివరించారు. కమిషనర్ సుమన్‌రావును కలిసిన వారిలో గ్రామస్థులు కొండ గణేష్‌గౌడ్, పంచర్ల గణేష్, బాలరాజుగౌడ్ తదితరులు ఉన్నారు.

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నూతన కలెక్టర్‌గా మిక్కిలినేని మనుచౌదరి

-కలెక్టరేట్‌లో కొత్త కలెక్టర్‌కు ఘనస్వాగతం పలికిన అధికార యంత్రాంగం, పాత కలెక్టర్ గౌతమ్ పాట్రుకు వీడ్కోలు

మిక్కిలినేని మనుచౌదరికి స్వాగతంపలికి బాధ్యతలు అప్పగించిన కలెక్టర్ గౌతం పొట్రు దృశ్యం

గౌతం పొట్రును ఘనంగా సన్మానించి వీడ్కోలుపలికిన జిల్లా అధికార యంత్రాంగం దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 13, ప్రభాతవార్త: మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నూతన కలెక్టర్‌గా మిక్కిలినేని మనుచౌదరి బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌గా కొనసాగిన గౌతం పొట్రు నుంచి నూతన కలెక్టర్ మనుచౌదరి కలెక్టర్ ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం మేడ్చల్‌జిల్లా కలెక్టరేట్‌లో జిల్లాకు నూతన కలెక్టర్‌గా బదిలీపై వచ్చిన మనుచౌదరికి పాత కలెక్టర్ గౌతం పొట్రు, జిల్లా అదనపుకలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియ, ఎఒ రాంమోహన్, పలువురు జిల్లాఅధికారులు కలెక్టరేట్‌లో ఘన స్వాగతం పలికారు. అయితే ముందుగా కీసరగుట్ట శ్రీరామలింగేశ్వరస్వామి దేవస్థానం అర్చకులు కలెక్టర్ ఛాంబర్‌కు విచ్చేసి కలెక్టర్ మనుచౌదరి బాధ్యతల స్వీకరణ సందర్భంగా వేదమంత్రాలతో పూర్ణకుంభంతో స్వాగతంపలికారు. కలెక్టర్ మను చౌదరిని పాతకలెక్టర్ గౌతం, అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్‌రెడ్డి, జిల్లా అధికారులు అభినందనలు తెలిపారు. గురువారంరాత్రి రాష్ట్ర వ్యాప్తంగా పలువురు ఐఏఎస్‌అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్రప్రభుత్వ ప్రధానకార్యదర్శి కె.రామ కృష్ణారావు ఉత్తర్వులు జారీచేయటం జరిగింది. ఈ నేపథ్యంలో మేడ్చల్‌జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన గౌతం పొట్రు సింగరేణికాలరీస్ కంపెనీలిమిటెడ్ డైరెక్టర్‌గా బదిలీ అయ్యారు. ఆస్థానంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్‌గా మిక్కిలినేని మనుచౌదరి బదిలీపై విచ్చేసి శుక్రవారం కలెక్టరేట్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఇదిలా ఉండగా మేడ్చల్ జిల్లాకలెక్టర్‌గా పనిచేసిన గౌతం పొట్రును ఘనంగా జిల్లాఅదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడ్డి, రాధికగుప్తా, డిఆర్‌ఓ హరిప్రియ, కలెక్టరేట్ ఎఒ రాంమోహన్, ఆర్డీఓలు ఉపేందర్‌రెడ్డి, శ్యాంప్రకాశ్‌లు, పలువురు జిల్లా అధికారులు, తహసీల్దార్లు ఘనంగా సన్మానించి గౌతమ్‌కు వీడ్కోలుపలికారు. మేడ్చల్ జిల్లాకలెక్టర్‌గా గౌతం పొట్రు 1సంవత్సరం8నెలలపాటు కలెక్టర్‌గాపనిచేసి సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ డైరెక్టర్‌గా బదిలీఅయ్యారు. దీంతో మేడ్చల్ జిల్లా నూతన కలెక్టర్‌గా మిక్కిలినేని మనుచౌదరి బాధ్యతలు స్వీకరించటంతో జిల్లాఅదనపుకలెక్టర్లు, జిల్లాఅధికారులు, వివిధ మండలాల తహసీల్దార్లు, పలువురు అభినందనలు తెలియజేశారు. టిజిఓస్ జిల్లాఅధ్యక్షులు జి.వినోద్‌కుమార్ తనసంఘసభ్యుల (జిల్లా అధికారుల)తో కలిసి నూతన కలెక్టర్ మనుచౌదరికి అభినందనలు తెలియజేశారు.

భూసమస్యలు రెవెన్యూ సదస్సులో పరిష్కరించాలి

-జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

రెవెన్యూ సదస్సులో అర్జీలనుపరిశీలిస్తున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 13, ప్రభాతవార్త:

భూసమస్యల ు సాధ్యమైనంత వరకు రెవె న్యూ సదస్సుల్లోనే పరిష్కరించాలని జిల్లాకలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. శుక్రవారం వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని ఎన్నేపల్లిలో నిర్వహించిన రెవె న్యూ సదస్సు ను జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఆకస్మికంగా సందర్శించారు. అర్జీదారుల సమస్యలు స్వయంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూసమస్యల పరిష్కార వేదికలుగా రెవె న్యూసదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూసదస్సులో వచ్చిన దరఖాస్తుల వివరాలు దరఖాస్తులు ఆన్లైన్‌లో నమోదు చేస్తున్నారా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివరాల నమోదులో ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో వివరాలు నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ నమోదు రిజిస్టర్లు పరిశీలించి పలు సూచనలు చేశారు. సమస్యలవారీగా అర్జీలు విభజిస్తూ, పక్కాగా రికార్డులు పొందుపర్చాలని అన్నారు. తహసీల్దార్‌స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని అన్నారు. ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని సూచించారు. ఒకవేళ సమస్య ను పరిష్కరించేందుకు నిబంధనలు అంగీకరించనిపక్షంలో దరఖాస్తుదారుడికి ఆ విషయాన్ని స్పష్టంగా అర్థమయ్యే రీతిలో తెలియజేయాలని అన్నారు. సదస్సులో అర్జీలు అందించేందుకు వచ్చే వారితో సున్నితంగా వ్యవహరించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజినల్ అధికారి వాసుచంద్ర, తహసీల్దార్ లక్ష్మీ నారాయణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వైకల్యం కలిగినవారిని గుర్తించి శస్త్రచికిత్సలు..

వైకల్యం కలిగినవారిని గుర్తించి శస్త్రచికిత్సలు చేయించినట్లయితే గౌరవప్రదమైన జీవితాన్ని ఇచ్చిన వారమవుతామని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ భవనంలో ఆకర్ ఆశ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వికారాబాద్, పూడూర్ మండలాలకు చెందిన వైద్య అధికారులు, ఐసిడిఎస్ సిడిపివోలు, సూపర్వైజర్లు, ఎఎన్ఎం, ఆశావర్కర్లకు ముందస్తు వైకల్యపరీక్షలు నిర్వహించడంపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమానికి ముఖ్యతిథిగా విచ్చేసిన జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాల్లో పుట్టుకతోనే కాకుండా ఇతరత్రా కారణాలవల్ల వైకల్యం పొందినవారిని గుర్తించి శస్త్రచికిత్సలు చేయించడానికి ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. వైకల్యం కలిగినవారిని గుర్తించి ఉచిత శస్త్రచికిత్సలు చేయించడం మనందరం అదృష్టంగా భావించాలని కలెక్టర్ తెలిపారు. శస్త్రచికిత్సల సందర్భంలో ఉచిత భోజన, రవాణాసౌకర్యం కల్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. చికిత్సలుచేసేందుకు వీలుగా గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని వీటిని సద్వినియోగం చేసుకునే విధంగా వివిధ శాఖలకు సంబంధించిన సిబ్బంది సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. వైకల్యం ఉన్నవారికి శస్త్రచికిత్సలతోపాటు ప్లాస్టిక్ సర్జరీలు కూడా ఉచితంగా చేయడానికి ముందుకు వచ్చిన ఆకర్ ఆశ చారిటబుల్ ట్రస్ట్‌ను కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో జిల్లావైద్యఆరోగ్యశాఖ అధికారి వెంకటరవణ, డిప్యూటి డిఎంహెచ్ఓ ప్రవీణ్, వైద్యాధికారులు శాలిని, నిఖిల్, మహమ్మద్, సౌమ్య, కృప, దేవిక తదితరులు పాల్గొన్నారు.

ప్రజారంజక ప్రభుత్వాన్ని ప్రతిఒక్కరు ఆశీర్వదించాలి

-ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి

ప్రొసీడింగ్స్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి

పూడూరు, జూన్ 13, ప్రభాతవార్త:

ప్రజారంజక ప్రభుత్వాన్ని ప్రతిఒక్కరు ఆశీర్వదించాలని పరిగి ఎమ్మెల్యే, వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంకోసం ఎంపిక చేసిన లబ్దిదారులకు శుక్రవారం పూడూరు మండల కేంద్రంలోని రైతువేదికలో ప్రొసీడింగ్స్‌ను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి గతంలో ఇచ్చిన 6హామీలను నెరవేర్చేందుకు కృషిచేస్తున్నారని వివరించారు. మండలంలోని ఆయాగ్రామాలకు మొదటివిడతగా రూ.15 కోట్ల, 30లక్షల నిధులతో 306ఇండ్లు మంజూరయ్యాయని అన్నారు. పేదలకు కార్పొరేట్‌వైద్యాన్ని అందించాలనే సదుద్దేశంతో పరిగిలో రాష్ట్రప్రభుత్వం రూ.27కోట్లనిధులతో నూతన ఆసుపత్రిభవనాన్ని నిర్మిస్తుందన్నారు. మండల ప్రజల కోరిక మేరకు రెండు విద్యుత్తు సబ్‌స్టేషన్లను మంజూరు చేయిస్తున్నట్లు, ప్రస్తుతం గట్టుపల్లిలో ఒకదానిని ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి, ఎంపిడిఓ పాండు, జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షులు పి.రఘునాథ్‌రెడ్డి, ప్రధానకార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి, పెంటయ్య, శ్రీనివాస్, మండలకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు సురేందర్, మాజీ ఎంపిటిసి సల్మాతాజుద్దీన్, నాయకులు నర్సింహ్మారెడ్డి, శ్యాసుందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గుప్తా, చిన్న నారాయణ, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

-ఆర్డీవో వాసుచంద్ర



రెవెన్యూసదస్సులో వినతులు స్వీకరిస్తున్న ఆర్డీవో వాసుచంద్ర

నవాబుపేట జూన్ 13, ప్రభాతవార్త:

భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి అని ఆర్డీవో వాసుచంద్ర అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మాదిరెడ్డిపల్లి, గేటువనంపల్లి గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఆయన మాదిరెడ్డిపల్లి సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలందరు సద్వినియోగం చేసుకుని భూవివాదాలను పరిష్కరించుకోవాలని సూచించారు. రెవెన్యూ సదస్సుల్లో పట్టా, ఇనాం, లావుని, సీలింగ్, భూదాన్, దానం, తదితర సమస్యలను 4వ కాలం ద్వారా ఖుష్కి తరి సంబంధిత సమస్యలు, 5వ కాలం ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. 6వకాలం ద్వారా వార సత్వం, భాగాలపంపకాలు, సాదాబైనామా కొనుగోలు, రిజిస్టర్ కొనుగోలు, దానం, బహుమానం, ఓఆర్‌సి అసైన్ మెంట్, కోర్టు ఉత్తర్వులు, 38 తదితర సమస్యలు, 7వ కాలం పాసుపుస్తకంలో సర్వే నెంబర్ ఎక్కించడం, 1ఏ కొత్త రికార్డులలో చేర్చడం, మిస్సింగ్, 1బి సర్వేనెంబరు నమోదైనా పేరు నమోదుకాకపోవడం, మ్యూటేషన్ పెండింగ్, కోర్టు ఉత్తర్వులు అమలు, సర్వేనెంబర్ ఉండి పేరు ఉన్నప్పటికీ సంతకం కాకపోవడం డిఎస్ పెండింగ్ సమస్యలు, పాస్ పుస్తకాల్లో సర్వేనెంబర్ల సవరణ, కులం, తండ్రిపేరు లింగం తదితర సమస్యల పరిష్కారం, నిషేధితజాబితాలో ఉన్నదాన్ని తొల గించడం, చేర్చడం, పట్టాహక్కుల గురించి తదితర అసైన్‌మెంట్ ఓఆర్సీరాని సమస్య, తదితర సమస్యల పరిష్కారంకోసం రెవెన్యూసదస్సుల్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ బుచ్చయ్య, ఉప తహసీల్దార్ శ్రీలత, ఆర్ఐలు రజిత, రాజు, రెవెన్యూ సిబ్బంది మహమ్మద్‌ఆలీ, పరమేశ్, మౌనిక, మాహబూబ్ జాని, శ్రీశైలం, పాషా, రాహుఫ్, నర్సింములు, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పరిగి రూరల్, జూన్ 13, ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన పరిగి పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. సయ్యద్ మల్కాపూర్ గ్రామానికి చెందిన నర్సింలు (30) కూలీపని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. గురువారం రాత్రి 11.30 సమయంలో గ్రామ శివారులోని పెట్రోల్ పంపు వద్ద నిల్చున్నాడు. గుర్తు తెలియని వాహనం వెనుక నుండి వచ్చి ఢీకొట్టింది. దీంతో నర్సిములు తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సంతోష్‌కుమార్ తెలిపారు.

తాళం వేసిన ఇంటికే కన్నం

-కందనెల్లి గ్రామంలో చోరీకి పాల్పడిన దొంగలు

ఇంట్లో వస్తువులను చిందర వందరగా వడేసిన దృశ్యం

పెద్దేముల్, జూన్ 13, ప్రభాతవార్త:

తాళం వేసిన ఇంటికే కన్నంవేసి దొంగతనానికి పాల్పడిన సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ ప్రశాంత్‌వర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దేముల్ మండలం కందనెల్లి గ్రామానికి చెందిన జంగం ప్రభులింగం ఇంట్లో గురువారం అర్ధరాత్రి ఇంటికి తాళం ఉన్నదని గమనించిన దొంగలు సుమారు రూ.93వేల విలువగల నగలు దొంగలించారని తెలిపారు. సంఘటన స్థలంలో ఆధారాల కోసం డాగ్ స్క్వాడ్, క్లూస్‌టీమ్ సహాయంతో ముమ్మర గాలింపుతో చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. బాధిత కుటుంబీకులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం, జంగం ప్రభులింగంకు ముగ్గురు కొడుకులు చంద్రమౌళి అలియాస్ రాజు, ప్రదీప్, దిలీప్‌లు ఉన్నారు. దిలీప్‌కు ఆరోగ్యం బాగాలేనందున గురువారం హైద్రాబాద్‌లోని ఆసుపత్రికి వెళ్ళారు. దీంతో వారింటికి తాళం వేసి ఉంది. దీనిని గమనించిన దొంగలు గురువారం రాత్రి ఆ ఇంట్లో దొంగతనానికి పాల్పడి ప్రదీప్‌కు సంబంధించిన బీరువా పగులకొట్టి అందులో ఉన్న ఆరు తులాల బంగారం అపహరించినట్లు తెలిపారు. అంతేగాకుండా రూ.30వేలు నగదు దొంగతనం చేసినట్లు కుటుంబీకులు, స్థానికులు చెబుతున్నారు. అపహరించిన బంగారం, నగదును తమకు ఇప్పించేవిధంగా చూసి న్యాయం జరిగేలా చూడాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు.

బడుగు, బలహీన వర్గాలకు అండగా ప్రభుత్వం - ఉస్మాన్ బిన్ అల్ హజ్రీ

బుడగజంగం బస్తి ఇండ్ల సమస్య పై రెవిన్యూ అధికారులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు.

మెహదీపట్నం, జూన్ 13, ప్రభాతవార్త : బడుగు, బలహీన వర్గాల ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఇన్ చార్జ్ ఉస్మాన్ బిన్ అల్ అజ్రి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు బిజ్జ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆసిఫ్ నగర్ మండల రెవెన్యూ అధికారులతో కలిసి బుడగ జంగం బస్తీలో పర్యటించారు. ఈ సందర్భంగా బుడగ జంగం బస్తీ వాసులకు పక్కా ఇండ్ల కోసం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఉస్మాన్ బిన్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలే కాకుండా, ప్రజల అవసరాల కోసం అనేక పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. బుడగ జంగం బస్తీలో ఇప్పటికే పలుమార్లు పర్యటించి ప్రజా సమస్యలను పరిష్కరించడం జరిగిందని గుర్తు చేశారు. పక్కా ఇండ్ల సమస్యను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో స్థానిక బస్తీ వాసులు సంతోషం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసునూరి శ్రీనివాస్, ఆకుల చంద్రశేఖర్, యువజన కాంగ్రెస్ నాయకులు సంతోష్ గౌడ్ బస్తీ అధ్యక్షులు సిద్దయ్య, కే లక్ష్మణ్, కే రామచందర్ ఉన్నారు.

కంటోన్మెంట్ సమగ్రాభివృద్ధికి సహకారం

మంచి నీటి కుళాయిని ప్రారంభిస్తున్న బానుక నర్మద మల్లిఖార్జున్

కంటోన్మెంట్, జూన్ 13 ప్రభాతవార్త: కంటోన్మెంట్ సమగ్రాభివృద్ధికి తాను సహకరిస్తానని బానుక నర్మద మల్లిఖార్జున్ పేర్కొన్నారు. శుక్రవారం మడ్‌ఫోర్డ్ మహంకాళీ ఆలయం వద్ద కంటోన్మెంట్ బోర్డు, భారతీయ జనతాపార్టీ సహకారంతో ఏర్పాటు చేసిన మంచినీటి కుళాయిని ఆమె ప్రారంభించారు. సికింద్రాబాద్ మహంకాళీ జిల్లా బిజెపి స్పోక్స్ పర్సన్ బిఎన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు అరుణ్, మధు, హరిక్రిష్ణ, నీరజ్, వినోద, విజయలక్ష్మీ, రేఖ, వనిత, సబిత తదితరులు పాల్గొన్నారు.

కుల దృవీకరణ పత్రాలు త్వరితగతిన అందించండి

తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న ప్రతినిధులు

కంటోన్మెంట్, జూన్ 13 ప్రభాతవార్త: విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో ఎస్సీ కుల దృవీకరణ పత్రాలు త్వరితగతిన అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జై భీమ్ మాల మహా సంఘం ప్రతినిధులు తహసీల్దార్‌ను కోరారు. శుక్రవారం సంఘం నేతలు నుక్క మధు, రాఘవేందర్ రావు, మల్లేష్‌లు మరేడ్‌పల్లి మండలం తహసీల్దార్‌ను కలిసి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలకు సంబంధించి వినతి పత్రం అందించారు. కుల దృవీకరణ పత్రాలు విషయంలో విచారణ తదంనతరం జారీ ప్రక్రియలో జరుగుతున్న ఆలస్యం విద్యార్థుల పాలిట శాపంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ధరఖాస్తులు కనిపించడం లేదని మరలా ఇవ్వాలని సిబ్బంది పేర్కొంటున్నారని తెలిపారు. తహసీల్దార్ సంతకం అయిన తరువాత కూడా ఆలస్యం జరుగుతుండడంపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. కుల వృవీకరణ పత్రాలు జమకు ఈ నెల 15వ ఆఖరి తేదీ అయిన నేపథ్యంలో తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయండి: కార్పొరేటర్

అల్వాల్, జూన్ 13 ప్రభాతవార్త: డ్రైనేజీ మరమత్తులు ,రుతుపవనాలు ప్రవేశించిన నేపథ్యంలో ముందుస్తు చర్యలకు సంబంధించి మచ్చబొల్లారం కార్పొరేటర్ జితేందర్‌నాథ్ జోనల్ కమీషనర్‌తో చర్చించారు. శుక్రవారం జడ్‌సి అపూర్వ్ చౌహాన్‌ను కలిసిన కార్పొరేటర్ డివిజన్ పరిధిలోని పలు సమస్యలు,అభివృద్ధి పనులు కొనసాగింపుకు సంబంధించిన అంశాలుపై వినతి పత్రం అందించారు. వరద నీటి కాలువలు, బాక్స్ డ్రైన్ నిర్మాణాలను వేగవంతం చేయాలని జితేందర్‌నాథ్ కోరారు. డ్రైన్ అనుసంధానం వాటి మరమత్తులుపై దృష్టి కేంద్రీకరించాలని తెలిపారు. వర్షం నిలిచే పాయింట్‌లను ముందుగానే గుర్తించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని అధికార యంత్రాంగాన్ని అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులుతో పాటుగా కాంగ్రెస్ సీనియర్ నేత బొబ్బిలి సురేందర్ రెడ్డి ఇతరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్

చార్మినార్,జూన్ 13 ప్రభాతవార్త : హైదరాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రిగా పున: నియమితులైన రాష్ట్ర రావాణా,వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను శుక్రవారం పాతబస్తీ బహదూర్‌పుర అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు కలిసి శాలువ కప్పి సన్మానించారు.కాగా ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఈ నెల ఎనిమిదివ తేదీన జరిగిన చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినందుకుగాను పాతబస్తీ దూద్‌బౌలికి చెందిన బత్తిని గౌరీ శంకర్ గౌడ్,బత్తిని అనిరుద్ గౌడ్‌లు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని,సంక్షేమ పథకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు.

పంజాగుట్టలో స్కూల్‌కు తాళం ...బయటే కూర్చున్న విద్యార్థులు

హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త: బడీడుకు వచ్చిన పిల్లలను స్కూళ్లో చేర్పించాలంటూ ఒకవైపు ప్రభుత్వం బడిబాట పేరుతో కార్యక్రమాలు చేపడుతోంది. అయితేఖైరతాబాద్ నియోజకవర్గంలోని ప్రతాప్ నగర్‌లో బస్తీ కమిటీ నేతలకు, స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న పాఠశాల యజమాన్యానికి తలెత్తిన వివాదం కారణంగా చిన్నారులు చదువుకుంటున్న బడికి తాళాలు వేయడం వివాదాన్ని రాజేసింది. వివరాల్లోకి వెళ్తే..పంజాగుట్ట, ప్రతాప్‌నగర్ బస్తీలోని రామాలయం ఆవరణలోని జీహెచ్ఎంసీకి చెందిన కమ్యూనిటీ హాలులో సుమారు 30 ఏళ్ల నుంచి సుశీలాదేవి మెమోరియల్ స్కూల్ పేరుతో ప్రాథమిక పాఠశాల నడుస్తోంది. వామన్‌రావు సహకారంతో ఈ పాఠశాలలో బస్తీలోని పేద పిల్లలను చేర్చుకుని నాలుగో తరగతి దాకా ఉచితంగా విద్యను అందిస్తున్నారు. అయితే 2018లో వామన్‌రావు మృతిచెందడంతో అమెరికాలో ఉంటున్న ఆయన కుమార్తె మాలతి స్కూల్ బాధ్యతలను చేపట్టారు. గతంలో ఈ స్కూల్‌లో 100 మంది విద్యార్థులు ఉండగా.. ఇప్పుడు 45 మంది విద్యార్థులు మాత్రమే ఉంటున్నారు. అయినప్పటికీ వీరికోసం కొంతమంది టీచర్లను పెట్టి స్కూల్‌ను నడిపిస్తున్నారు. కొత్తగా వచ్చిన నిబంధనల ప్రకారం స్కూల్‌కు ప్రభుత్వ గుర్తింపు తప్పనిసరి అని చెప్పడంతో సుశీల వామన్‌రావు ఎడ్యుకేషన్ సొసైటీ పేరుతో సంస్థను రిజిస్ట్రేషన్ చేసి పాఠశాలను నడిపిస్తున్నారు.ఇదిలా ఉంటే స్కూల్ నిర్వాహకులు, బస్తీ కమిటీ పెద్దలకు మధ్య ఇటీవల వివాదం తలెత్తింది. దీంతో తమ బస్తీ అవసరాల కోసం ఏర్పాటైన కమ్యూనిటీ హాలులో స్కూల్ నడిపించేందుకు వీల్లేదని బస్తీ కమిటీ నేతలు పట్టుబట్టారు. ఆ స్కూల్‌లోని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని స్కూల్ నిర్వాహకులకు లేఖ రాశారు. తమకు కొంచెం సమయమిస్తే.. అనుకూలమైన చోటు దొరకగానే ఖాళీ

చేస్తామని స్కూల్ నిర్వాహకులు బదులిచ్చారు. కానీ స్కూల్ నిర్వాహకుల మాట వినిపించుకుని బస్తీ కమిటీ పెద్దలు..వారం క్రితం కమ్యూనిటీ హాలుకు తాళం వేశారు. వేసవి సెలవులు ముగియడంతో గురువారం నుంచి పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో స్కూల్‌కు వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులకు కమ్యూనిటీ హాలుకు భారీ తాళం కనిపించింది. దీంతో పిల్లలను బయటే కూర్చోబెట్టి పాఠాలు చెప్పారు. ఈ వ్యవహారం గమనించిన విద్యార్థుల తల్లిదండ్రులు పోలీసులు, మీడియాకు సమాచారం అందించారు.కమ్యూనిటీ హాలుకు వచ్చిన పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ శోభన్‌తోపాటు ఇతర సిబ్బంది బస్తీ కమిటీ పెద్దలతో మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉంటే చట్టపరంగా చూసుకోవాలి తప్ప పిల్లల ను రోడ్డున పడేసే హక్కులేదని తేల్చి చెప్పారు. వెంటనే తాళాలు తీయకపోతే చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. దీంతోబస్తీ కమిటీ నేతలు తాళాలను తొలగించారు. రామాలయం ఆవరణలో క మ్యూనిటీహాల్‌ను తాత్కాలికంగా తామే స్కూల్ కోసం ఇచ్చామని, అయితే బస్తీవాసుల అవసరాలకు ఉపయోగిం చకుండా ప్రైవేటు స్కూల్ ఏర్పాటు చేసి రిజిస్టర్ చేసు కోవడంతోనే తాము తాళాలు వేశామని బస్తీ కమిటీ నేత లు తెలిపారు. ఈ వ్యవహారంపై జీహెచ్ఎంసీతో పాటు విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదులు చేస్తామని వారు పేర్కొన్నారు.

బస్సు ఛార్జీల పెంపు "ప్రజాస్వామ్య విరుద్ధం

చిక్కడపల్లి, జూన్ 13 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో 20 బస్సు ఛార్జీల పెంపు "ప్రజాస్వామ్య విరుద్ధం మరియు అశాస్త్రీయం" అని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులూ విజయ్ మల్లంగి మండిపడ్డారు. అధిక బస్సు ఛార్జీల పెంపు నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల భారాన్ని పెంచుతుందని, ఇది పేదలపై పెను భారాన్ని మోపుతుందన్నారు. శుక్రవారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్ బస్సు భవన్ వద్ద శుక్రవారం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్జయానికి వ్యతిరేకంగా ప్లకార్డులు చేతబూని నినాదాలు చేస్తూ బస్సు ఛార్జీల పెంపుపై ఆప్ రాష్ట్ర నాయకులూ టి. రాకేష్ సింగ్ నేతృత్వంలో ఆమ్ ఆద్మీ పార్టీ శ్రేణులు తమ ఆగ్రహాన్ని ప్రదర్శించారు. ఈ ప్రదర్శనకు ముఖ్యఅతిథిగా హాజరైన విజయ్ మల్లంగి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు వివక్షతతో కూడుకున్నవని, మహిళలకు బస్సు ప్రయాణాన్ని ఉచితం చేసి పురుషులకు బస్సు చార్జీలు రెట్టింపు చేయడం మహిళల ఉచిత బస్సు ప్రయాణాల వాగ్దానానికి ద్రోహం అని ఆగ్రహం వ్యక్తం చేసారు. సాధారణ ప్రజల ప్రయోజనం కోసం రవాణా సేవ అందించబడినందున, ఎలాంటి లాభాలను ఆశించకుండా ప్రజల ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వమే ఆర్టీసీ అదనపు ఖర్చును భరించాలన్నారు. కాంగ్రెస్

శుక్రవారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్ బస్‌భవన్ ముందు ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించిన దృశ్యం

పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మర్చిపోయి ప్రజలపై భారీ ఛార్జీలు విధించడం సిగ్గు చేటన్నారు. పరిపాలనా మార్పులు తీసుకురావడం మరియు ప్రభుత్వమే ఎలక్ట్రిక్ బస్సులను నడపడం ద్వారా నష్టాన్ని తగ్గించాలని అన్నారు. ఆర్టీసీ బస్సు చార్జీల పెంపును వెంటనే ఉపసంవరించుకోవాలని లేనిపక్షంలో తమ ఆందోళనను తీవ్రతరం చేస్తామని విజయ్ మల్లంగి హెచ్చరించారు. ఈ ప్రదర్శనలో ఆప్ నేతలు సుధారాణి, డా.లక్ష్య నాయుడు, బాబూలాల్ పవార్, రాకేష్ రెడ్డి, ఆఫస సలాం, జావీద్ షరీఫ్, ఎండి. సోహైల్, ఎండి. షాబాజ్, డి. తివారి, రెహెమాన్ షరీఫ్, జుహీ, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక వైద్య సమస్యలపై అవగాహన పెరగాలి

చిక్కడపల్లి, జూన్ 13 ప్రభాతవార్త: నేడు సామాజిక రుగ్మతలు పై అవగాహన లేకపోవటం పెద్ద సమస్యగా వైద్య పరంగా ఎక్కువ మందికి కనీసం తమకు ఉన్న అనారోగ్యం పై ఆలోచన కూడా లేని పరిస్థితి ఉందని శాసన మండలి సభ్యులు సురభి వాణీ దేవి అన్నారు. శుక్రవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై ప్రముఖ సాంస్కృతిక సంస్థ రాగ సప్త స్వరం నాలుగు దశాబ్దాల వేడుకల సందర్భంగా మానే పల్లి జ్యూలర్స్ సహకారం తో వైద్య విద్యా రంగాలకు చెందిన ప్రముఖులచే అవగాహన ప్రసంగాలు ఏర్పాటు చేశారు. డాక్టర్ విజయ భాస్కర్ మోకాళ్ళ నెప్పులు, డాక్టర్ రమ్య రొమ్ము క్యాన్సర్ సమస్యలపై, డాక్టర్ జ్యోత్స్న రావు న్యూక్లియర్ వైద్య విధానం పై, సర్వ మంగళ విద్యా విధానం పై, డాక్టర్ శరత్ జ్యోత్స్న రాణి పిల్లల పెంపకం పై, పద్మావతి గృహ హింస పై, డాక్టర్ పద్మా వీరపనేని స్త్రీ సమస్యలు పై ఆసక్తికర ప్రసంగాలు చేశారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వాణీ దేవి పాల్గొని ప్రసంగకర్తలను సత్కరించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలో ఆరోగ్యంపట్ల కనీసం అవగాహన వుంటాం లేదని అవేదన వ్యక్తం చేశారు.

వివిధ రంగాలకు చెందిన వారిని సత్కరించిన దృశ్యం

సామాజిక రుగ్మతలు పై పోరాటంకు విద్య ప్రధానమని చెప్పారు. అధ్యక్షత వహించిన ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం మాట్లాడుతూ రాగసప్త స్వరం పేరుకు తగినట్లు ఏడుగురు ప్రముఖులు ప్రశంగాలు ఏర్పాటు చేసి నాలుగు దశాబ్దాల వార్షిక వేడుక అర్థవంతంగా నిర్వహించిందని అభినందించారు. వేదికపై జీవిత బీమ సంస్థ సుబ్రహ్మణ్యం,యూనియన్ బ్యాంక్ శ్రీనివాస్, ఆధ్యాత్మిక వేత్త రామ కృష్ణ, గాయని శ్రీమణి, వంశీ రామరాజు తదితరులు పాల్గొనగా సంస్థ అధ్యక్షులు వివిఎస్.రాజ్య లక్ష్మి స్వాగతం పలికారు. తొలుత ఆమని బృందం సినీ గీత విభావరి కట్టుకుంది.

బంజారాహిల్స్ హాస్పిటల్‌లో దారుణం..

-కడుపునొప్పితో చికిత్సకోసం వచ్చిన గర్భిణి మృతి

వంజగుట్ట, జూన్ 13 (ప్రభాతవార్త)ః కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న విమలాకుమారి ఏడు నెలల గర్భిణి. కడుపునొప్పితో బాధపడుతున్న ఈమెను సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న భర్తఈ నెల 10న బంజారా హిల్స్‌రోడ్డు నంబర్ 1 లోనని కేర్ ఆసుపత్రిలో చేర్పించాడు. అల్ట్రాసౌం డ్ స్కాన్ చేసిన ఆసుపత్రి గైనకాలజిస్ట్ రజని ఇద్దరు కవల పిల్లలలో ఓ పాపా చనిపోయిందనని చెప్పారు. ఆరోగ్య భద్రతనుంచి అప్రూవల్ రాకపోవడంతో మూడు లక్షల రూపాయలు చెలిన్లంచాలని చెప్పడంతో కుటుంబ సభ్యులు లక్ష రూపాయలు చెల్లించారు.బుధవారం ఉదయం విమలకుమారికి శస్త్రచికిత్స నిర్వహించి గర్భంలో కవల పిల్లల్లో మృతి చెందిన ఒక పాపను, ప్రాణాలతో ఉన్న ఒక బాబును బయటకు తీశారు.అయితే బాబు ప్రాణాలతో ఉన్నాఆరోగ్య పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో ఐసీయూలో ఉంచారు. మృతి చెందిన పాప అంత్యక్రి యలను నిర్వహిస్తుండగానే ఆసుపత్రి సిబ్బంది మరోసారి ఫోన్ చేసి మీ భార్య పరిస్థితి బాగోలేదని వెంటనే రావాలని సూచించారు.ఆ తర్వాత అదేరోజు రాత్రి 7.30 గంటల సమయంలో విమలకుమారి మృతి చెం దిందని కుటుంబ సభ్యులకు ఆసుపత్రి వారు తెలిపారు. దీంతో షాక్‌కు గురైన భర్త ఖైరతాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.సరైన సమయంలో చికిత్స అందించకపోవడం వల్లే కవల పిల్లలకు జన్మనివ్వాల్సిన తన భార్య మృతి చెందారని, ఇందుకు కారణమైన గైనకాల జిస్ట్, యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

లాలాపేట్ విజయ డెయిరీలో బాయిలర్ పేలుడు

తార్నాక, జూన్ 13 ప్రభాతవార్త : లాలాపేటలోని తెలంగాణ విజయ డెయిరీలో శుక్రవారం బాయిలర్ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో తీవ్ర గాయాలైన ఒకరితోపాటు మరో ముగ్గురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. డెయిరీలోని బాదం మిల్క్ బాయిలర్ నిలిపివేసిన తర్వాత 20 నిమిషాలు దాని మూతను తెరవకూడదని తోటి కార్మికులు చెబుతున్నారు. కానీ ఈ ఘటనలో సమయం పూర్తికాకముందే 12 ఏళ్ల అనుభవం ఉన్న రవి బాయిలర్ మూత తెరవడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. బాయిలర్ మూత తిరగడంతో ఆ మూత గాజుది కావడంతో గాజు పగిలి చెల్లాచెదురు కావడంతో పాటు లోపలి నుంచి ఒక్కసారి ఆవిరి బయటకు రావడంతో రవితో సహా అక్కడే ఉన్న మీరజ్, చంద్రయ్య, మరో మహిళకు స్వల్ప గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన రవిని డీఆర్డీవో అపోలో ఆసుపత్రికి తరలించగా, మిగిలిన వారిని నాచారం ఈఎస్ఐ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. దాదాపు 50 శాతం కాలిన గాయాలైన రవి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తోటి కార్మికులు చెబుతున్నారు. రవి గత 12 ఏళ్లుగా కాంట్రాక్ట్ పద్ధతిలో ఆపరేటర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ ఘటనపై అధికారులు ఎవరూ నోరు మెదపడం లేదు. భోజన విరామ సమయం కావడంతో కార్మికులు ఎవరూ పెద్దగా లేని సమయంలో బాయిలర్ పేలడంతో పెను ప్రమాదం తప్పినట్లు అయింది.

తొలగించిన 26 కులాలను బిసి జాబితాలో చేర్చాలి

కెపిహెచ్బి కాలనీ, జూన్ 13, ప్రభాతవార్త ఖైరతాబాద్‌లో గల బిసి కమిషనర్ ఆఫీస్‌లో కమిషనర్‌ని కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ జాబితా నుండి తొలగించిన 26 కులాల వారిని తిరిగి బీసీ జాబితాలో చేర్చవలసిందిగా బీసీ కమిషనర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయవలసిందిగా కోరుతూ కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ 14.08.2014 జిఓఎంఎస్ నంబర్ 3 ద్వారా గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 26 కులాలను బీసీ జాబితాలో నుండి తొలగించడం జరిగిందన్నారు. ఈ 26 కులాల వారు ఆర్థికంగా వెనుకబడిన వారు వీరిలో ఆటో రిక్షా కార్మికులుగ, హమాలిలుగ, నిర్మాణ రంగ కార్మికులుగ, వీధి వ్యాపారులుగ వివిధ వృత్తులతో జీవనం సాగిస్తున్నారని, బీసీ జాబితా నుండి తొలగించడం వల్ల వీరికి ఆర్థిక ఉపాధి, ఉద్యోగాలు, పిల్లలకు విద్యా అవకాశాలు కోల్పోయి గత 11వ సంవత్సరాలుగా వీరికి అన్యాయం జరిగిందని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రస్తుతం 26 కులాలు వారు నిస్సహాయులై దయనీయ స్థితిలో ఉన్నారని, వీరిని తిరిగి బిసి కులాల జాబితాలో చేర్చవలసిందిగా బీసీ కమిషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసి న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ తరఫున కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, ఎన్.నాగేంద్ర, కలిగినీడి ప్రసాద్, అడబాల షణ్ముఖ, పోలిబోయిన శ్రీనివాస్, మాధవ్ పులగం సుబ్బు, పుష్పలత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మణికొండలోని నాలాలన్నింటిని శుభ్రం చేస్తాం : కమిషనర్

- వరద నీటి ఇబ్బందులు లేకుండా చూడాలని కాలనీ వాసుల వినతి

నార్సింగి, జూన్ 13 ప్రభాతవార్త : మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న నాలాలన్నింటిని శుభ్రం చేస్తున్నామని కమీషనర్ ప్రదీప్ కుమార్ పేర్కొన్నారు. గతంలో ఆల్ కాలనీస్ ఫెడ్రేషన్ అధ్యక్షులు వంశీ ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం వెళ్లి వర్షాకాలంను దృష్టిలో ఉంచుకొని నాలాలు, వరద నీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కమీషనర్‌కు విన్నవించుకున్నారు. కాలనీ ప్రతినిధుల బృందం అభ్యర్థన మేరకు స్పందించిన కమీషనర్ ప్రదీప్ కుమార్ శుక్రవారం స్పెక్ట్రమ్ విల్లాస్ సమీపంలోని నాలా వద్ద పరిశుభ్రత పనులు ప్రారంభించారు. ఈ పనులను కమీషనరత్ పాటు ఆల్ కాలనీస్ అధ్యక్షులు వంశీ, వివిధ కాలనీల ప్రతినిధుల బృందం దగ్గరుండి పరిశీలించారు. శనివారం ఇదే పని ఈవివి కాలనీలో కొనసాగుతుందని కమీషనర్ ప్రదీప్ కుమార్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఇబ్బందులు దూరం చేసేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నామన్నారు. మున్సిపల్ పరిధిలోని ఏ ప్రాంతానికి చెందిన వారైనా తమ ఇబ్బందులను నేరుగా మున్సిపల్ కార్యాలయంకు వచ్చి చెప్పాలని, వీలైనంత త్వరగా పరిష్కారం చేస్తామన్నారు. ఆల్ కాలనీస్ ఫెడ్రేషన్ అధ్యక్షులు వంశీ మాట్లాడుతూ కాలనీలలోని ప్రజలంతా సకాలంలో ఆస్థిపన్నులు

మణికొండ స్పెక్ట్రం విల్లాస్ వద్ద జరుగుతున్న నాలా పరిశుభ్రత పనులను పరిశీలించిన కమీషనర్ ప్రదీప్ కుమార్, ఆల్ కాలనీ ఫెడ్రేషన్ అధ్యక్షులు వంశీ తదితరులు.

చెల్లిస్తున్నారని, అదే విధంగా వారికి మౌళిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా వర్షాకాలంలో వరద నీరు లోతట్టు ప్రాంతాలలోకి వచ్చి ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తుందని, ఈ సారి ఆ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే నాలాల్లో చెత్తను ఎప్పటికప్పుడు తొలగిస్తే వరదనీరు సులువుగా దిగువ ప్రాంతాలకు వెళ్తుందన్నారు. ఎక్కడ వరద నీరు, నాలా ఇబ్బందులు ఉంటే ఆల్ కాలనీస్ ఫెడ్రేషన్ దృష్టికి తీసుకు రావాలని వంశీ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, కార్యదర్శి రవీందర్‌రెడ్డి, ఈవివి కలనీ అధ్యక్షులు రావి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే తలసాని

బేగంపేట జూన్ 13,ప్రభాతవార్త నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం బేగంపేట డివిజన్ లో పర్యటించి 76లక్షల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు.ముందుగా స్విమ్మింగ్ పూల్ లో 48లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న షెడ్ నిర్మాణం,ఎస్ఎస్ ఫ్లోరింగ్ ,పెయింటింగ్ తదితర అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసారు.అనంతరం పాటిగడ్డ పార్కువద్ద 19.50లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న గేట్ ఏర్పాటు టాయ్‌లెట్ల నిర్మాణం ఎస్ ఎస్ ఫ్లోరింగ్ పనులకు శంఖుస్థాపన చేసారు .అదే విధంగా వికార్ నగర్ లో 8.50లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ స్విమ్మింగ్ పూల్ కు వచ్చే ,పాటిగడ్డ పార్కులో కరాటే నేర్చుకునేందుకు వచ్చే విధ్యార్థులను దృష్టిలో ఉంచుకొని వారికి కనీస సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.వికార్ నగర్‌లోని కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీ లైన్ పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు.రోడ్ల

అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే తలసాని.

నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ టి.మహేశ్వరి శ్రీహరి,మాజీ కార్పోరేటర్ అత్తెల్లి మల్లిఖార్జున్ గౌడ్,డీసీ డాకు నాయక్,ఈఈ సుబ్రమణ్యం,వాటర్ వర్క్స్ డీజీ

బిజినెస్ కరస్పాండెంట్ కేంద్రం సందర్శన

కరస్పాండెంట్ సెంటర్‌ను సందర్శించిన మేనేజర్ సంజీవ్ కుమార్ శర్మ

ఘట్‌కేసర్‌రూరల్, జూన్13, ప్రభాతవార్త: పోచారం మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో కెనరా బ్యాంకు తరపున బిజినెస్ కరస్పాండెంట్ ద్వారా సేవలు అందిస్తున్న కేంద్రాన్ని శుక్రవారం బ్యాంకు మేనేజర్ సంజీవ్‌కుమార్ శర్మ సందర్శించారు. పోచారం కెనరా బ్యాంకు తరపున బిజినెస్ కరస్పాండెంట్ ద్వారా ప్రతి నెల 60 నుండి 70 లక్షల వరకు టర్నోవర్ సేవలు అందించడం పట్ల బ్యాంకు మేనేజర్ సంతృప్తి వ్యక్తం చేశారు. పేదప్రజలకు అందుబాటులో ఉండి వలసకార్మికులకు ఆధార్‌కార్డు ద్వారా పెద్దఎత్తున నగదు లావాదేవీలు నిర్వహిస్తున్న బిపిసెంటర్‌నిర్వహకురాలుసారాగల్లరేణుకను మేనేజర్ అభినందించారు. ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్, బీహార్‌తదితర రాష్ట్రాలకు చెందిన వలస కూలీలు బ్యాంకు వద్దకురాకుండానేవారిసమాయా నుకూలంగా కేవలం ఆధార్‌కారుద్వారానే నగదు లావాదేవీలు నిర్వహించడం పట్లబిసిసెంటర్ నిర్వహకులను ప్రశంసించారు. బ్యాంకులావాదేవీలన ఎవినియోగ దారులకుమరింతఉన్నతిగాఅందించాలని బిసి నిర్వహకురాలను కోరారు. మేనేజర్‌తో పాటు స్థానికులు సారాగల్ల రమేశ్ ముదిరాజ్ పాల్గొన్నారు వ్యవసాయ కర్చులు తగ్గించుకునేలా రైతులకు సలహాలు,

సజ్జన్‌పల్లిలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

డా.మాధవి, డా. లీలారాణి,

మొయినాబాద్, జూన్13, ప్రభాతవార్త : మొయినాబాద్ మండలంలోని రైతుముంగిట్లో శాస్త్రవేత్తలు, మండల వ్యవసాయా అధికారి అనురాధ అధ్వర్యంలో కార్యాక్రమం ఏర్పాటుచేశారు, ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిథిలుగా ప్రో.జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతుముంగిట్లో శాస్త్రవేత్తలు ప్రోగ్రామ్ నిర్వహించారు, ఈ కార్యాక్రమంలో ముఖ్య అతిథిగా వ్యవసాయ సహకార సంఘం పిఎసిఎస్ చైర్మెన్ చంద్రారెడ్డి, హజరయ్యారు, శాస్త్రవేత్తలు రైతులతో మాట్లాడుతూ సేంద్రీయ ఎరువుల ప్రాదాన్యత మరయిఉ వాటి వలన కలిగి ప్రయోజనాలు వివరించడంతో పాటు జీవన ఎరువులను వరి, కూరగాయలు, పూలతోటలు, ఏవిధంగా వాడాలో సవివరంగా రైతులకు వివరించారు, రైతులు విత్తనాలు వేసే సమయం కాబట్టి, ఇప్పుడు రైతులు విత్తన రశీదులను ఎందుకు బద్రపరుకుకోవాలో వివరించారు, పర్యావరణ పరిరక్షణ కోరకు చెట్లను పెంచడం ద్వారా ఎలా కార్బన ఉద్గారాలు తగ్గుతాయో వివరించారు, సాగు కర్చు తగ్గించుకోవడానికి వరి పంటలో సమగ్ర పోషక కలుపు నీటి మరియు చీడపీడలు యాజామాన్యం గురించి తెలియజేశారు, కోత్త తరం కలుపు మందులను సరైన సమయంలో వేసుకుంటేనే పనిచేస్తాయని వివరించారు, వరిలో వడిపి, ఇతర పంటల్లో తైదగడ్డి జుంజర గడ్డి నివారణ చర్యలు వివరించారు, పిఎసిఎస్ చైర్మెన్ చెంద్రారెడ్డి మాట్లాడుతూ విత్తన కోనుగోలు కేంద్రాన్ని పరిసర ప్రాంతాల్లో ఏర్పాటుకు ప్రయత్నం చేస్తామని రైతులకు హామిఇచ్చారు, వివరిగి వ్యవసాయ అదికారిణి మాట్లాడుతూ జనుము విత్తనాలు అందుబాటులో ఉండటంలో రైతులు అందరు కోనుగోలు చేయాలని కార్యాక్రమాన్ని ముగించారు, రైతులు అశోక శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, గోపాల్‌రావు, బాల్‌రెడ్డి, బికంబర్‌రావు, విద్యార్దులు పాల్గొన్నారు,

సిఎం సహాయనిధి చెక్కులు అందజేత

సిఎం సహాయ నిధి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి

షాద్‌నగర్‌రూరల్, జూన్13, ప్రభాత వార్త : ముఖ్యమంత్రి సహాయ నిధికి ధరఖాస్తుచేసుకున్న పలువురికి మంజూరైన చెక్కులను శుక్రవారం ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డిషాద్‌నగర్ పట్టణంలోని తన కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...ప్రభుత్వసంక్షేమ పథకాలను ప్రజలకు అందజేయడంలో తన వంతు సహయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని, అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పొందిన వారిలో నందిగామ మండలానికి చెందిన పద్మమ్మ, వాల్కె రమేష్, కొత్తూరు మండలానికి చెందిన ఎం.డి.ఖాదర్, ఫరూఖ్‌నగర్ మండలానికి చెందిన సయ్యద్ రసూల్, శ్రీనివాసులగూడెం ప్రవీణ్, జంగయ్య, సింగప్ప, పాత్లావత్ నీల, కొందుర్గు, చౌదరిగూడ మండలలానికి చెందిన బి.చెన్నయ్య, డబ్బు మల్లేష్, బుట్ట రాము, మూడవత్ బామిని, నర్వ మండలానికి చెందిన పి.రంగన్న, జనార్దన్‌రెడ్డిలు ఉన్నారు. ఈసందర్భంగా వారందరు తమకు సీఎం సహాయనిధిచెక్కులు అందేలా చూసిన ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఫరూఖ్‌నగర్ మండల మాజీ వైస్ ఎంపీపీ మౌనిక హరిక్రిష్ణగౌడ్, మాజీ జడ్పీటీసీ తనయుడు రామకృష్ణ, పాపిరెడ్డిగూడ మాజీ సర్పంచి విష్ణువర్ధన్‌రెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నేతలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, ఉన్నారు.

తొందరగా ఇళ్లు నిర్మించుకోవాలి

ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న సయ్యద్ సాదిక్

షాద్‌నగర్, ప్రభాతవార్త, జూన్13: ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్దిదారులుసకాలంలో నాణ్యతతో ఇండ్లను నిర్మించుకోవాలని షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్ లబ్దిదారులను కోరారు. శుక్రవారం మండల పరిధిలోని శ్రీరంగాపూర్, సోమారంపాడు గ్రామాల్లో ఆయన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరిగిందని, లబ్దిదారులు సకాలంలో తమ ఇండ్లను నాణ్యతతో నిర్మించుకొని ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా నాయకుడు భీమిడి రోహిత్ రెడ్డి, మాజీ సర్పంచ్ టప్ప జంగయ్య, నాయకులు అశోక్ గౌడ్, రవి యాదవ్, గోపాల్ గౌడ్, కొండయ్యలతో పాటు లబ్దిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మీ పిల్లల భవిష్యత్తుకు సహకరించండి

ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి

షాద్‌నగర్, ప్రభాతవార్త, జూన్13: ఉదయాన్నే లేచి.. సంచి భుజాన వేసుకొని.. చెత్తకాగితాలు, ప్లాస్టిక్ బాటిళ్లు ఏరుకుని వాటిని అమ్మగా వచ్చిన డబ్బులతో తమ పిల్లలకు పోషించుకుంటారు.. ఇది కొందరి జీవితం.. చివరకువీళ్లపిల్లలుకూడాచదువు లేకుండా తల్లిదండ్రులను అనుసరిస్తుంటారు. ఈ దుర్గతి పోవాలని, వారి పిల్లల జీవితాల్లో అక్షరపు వెలుగులు రావాలని డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ మీడియేటర్ డి.గోపాల్ నారాయణ ఓ అడుగు ముందుకు వేశాడు. ఇందులోభాగంగావారి పిల్లల చదువులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలని, ప్రభుత్వ పాఠశాలల్లో పేద పిల్లలకు కల్పించే సదుపాయాల గురించి వివరించారు. విద్యార్థుల చదువుల కోసం ప్రభుత్వం ఉచితంగా వసతి గృహాలను ఏర్పాటు చేసిందని, వారికి ఉచితభోజనం, పుస్తకాలు, దుస్తులు కూడా ప్రభుత్వమే అందిస్తుందని తెలిపారు. చెత్తాచెదారంసేకరించేప్పుడు మాస్కులు ధరించాలని సూచించారు. చెత్త సేకరించే కుటుంబాలన్నీ ఊరి చివరన ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారని గోపాల్ నారాయణ అన్నారు.

వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే విషయాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు ఆయన వివరించారు. అదేవిధంగా వారి ఆరోగ్యం కోసం వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని, ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వాహకులనుఆయన కోరారు. నిత్యం చెత్తా చెదారం సేకరించే ఇలాంటి వారికి సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉంటుందని, దానిని

డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ మీడియేటర్ గోపాల్ నారాయణ

చెత్త సేకరించే వారికి అవగాహన కల్పిస్తున్న గోపాల్ నారాయణ

దృష్టిలో పెట్టుకొని వారికి వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం పాఠశాలలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థులను పాఠశాలల దిశగా నడిపించేందుకు ఈ మేరకు కృషి చేస్తున్న గోపాల్ నారాయణను పలువురు అభినందిస్తున్నారు.

పొరుల్లో శుభ్రత పట్ల స్పష్టమైన అవగాహన

చెత్త వేరుచేతనే శుభ్రతకు మెరుగైన దారి

ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజలు, మున్సిపల్ అధికారులు

కొత్తూరు, ప్రభాతవార్త, జూన్13: వందరోజుల ప్రణాళిక ఒకమార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమంలో భాగంగా కొత్తూరు మున్సిపల్ కార్యాలయం వద్ద, పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తడిచెత్త, పొడిచెత్త వేరు చేయడంపై ప్రజలకు సూచనలు, సలహాలతో పాటు సీజనల్ వ్యాధుల నివారణపై అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఇంట్లో చెత్తను వేరుచేసే విధానాన్ని అలవర్చుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ వాతావరణ మార్పులతో కూడిన వ్యాధుల నుండి ప్రజలను రక్షించేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని, తడిచెత్త, పొడిచెత్తను వేరు చేయడం ద్వారా శుభ్రతను మెరుగుపరచవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎల్.బాలాజీ, కౌన్సిలర్ జె.కరుణ సుదర్శన్ గౌడ్, బాబూల్ చౌదరి, మున్సిపల్ వార్డు ఆఫీసర్లు, మెప్మా సిబ్బంది, స్వయంసహాయకసంఘాలసభ్యులుమున్సిపల్‌సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ

నందిగామజూన్13ప్రభాతవార్త: నందిగామమండలంసిడితండా గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న తాటిగడ్డతండాలో తండాకు చెందిన జటావత్ చాందిని ఇంటి నిర్మాణానికి సిడితాండ పంచాయతీ కార్యదర్శి ముడావత్ రవీందర్ నాయక్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ కరుణాకర్ రెడ్డి, జటావత్ తుల్చా, ఈశ్వర్, జటావత్ లక్ష్మణ్ నాయక్, కారోబర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. ..నందిగామలో.....నందిగామ మండల కేంద్రంతో పాటు బండగుట్ట తండా గ్రామాలలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లికార్జునెడ్డి కాంగ్రెస్ నాయకులు జిల్లెల్ల రామ్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ సి, మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ, పిట్టల రాములు, అంతయ్య, ఎర్రగారి రమేష్ ,చించోటి కృష్ణగౌడ్, గంగిశెట్టి శ్రీశైలం, సార వెంకటేష్, కేశ మోని రామచంద్రి, శివగల సతీష్, తడకల జంగయ్య, బుర్రి నరేందర్‌లు పాల్గొన్నారు.

మహిళ బిసి కమిటీ ఎన్నిక

నందిగామ జూన్ 13 ప్రభాతవార్త : నందిగామ మండలం అప్పారెడ్డి గూడ గ్రామంలోబీసీసేన మహిళా గ్రామకమిటీని నందిగామ మండల అధ్యక్షురాలు గంగిశెట్టి జ్యోతి కుమార్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అపరెడ్డి గూడ నూతన కమిటీ అధ్యక్షులుగా నాగుల గౌతమి, ఉపాధ్యక్షులుగా వడ్ల నిర్మలమ్మ, ప్రధాన కార్యదర్శిగా సరిత ముదిరాజ్, కార్యదర్శిగా మేదరి భాగ్యలక్ష్మి, కోశాధికారిగా కమ్మరి సంగీతలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులుబర్క కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శిజువ్వు సుధాకర్, జిల్లా కన్వీనర్ సదర్ శ్రీనివాస్, నియోజకవర్గం లోని ఆయా గ్రామాల బీసీ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

మృతులకు సాకేత్ ప్రణామంలో ఘన నివాళి

సాకేత్ ప్రణామంలో మౌనం పాటిస్తున్న అసోసియేషన్ సభ్యులు

మేడ్చల్, జూన్13, ప్రభాతవార్త : అహ్మదాబాద్‌లోని విమాన ప్రమాద మృతులకు గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని గౌడవెల్లిలో గల సాకేత్‌ప్రణామంలోఫ్రెండ్‌అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాలనీలో శుక్రవారం సమావేశమై మృతుల ఆత్మ శాంతించాలనిమౌనంపాటించిశ్రద్ధాంజలీఘటించారు జేవీవీనాయకుడు వరప్రసాదరావు, అసోసియేషన్ నాయకులురామకృష్ణ, శ్రీరామ్మూర్తి నాయుడు, కుమారి, రాధిక, సురేఖలు పాల్గొన్నారు.

జి ఎం ఆర్. ఆధ్వర్యంలో యువతకు స్కిల్ ట్రైనింగ్

శంషాబాద్, జూన్13, ప్రభాతవార్త : శంషాబాద్ ఎయిర్ పోర్ట్ క్యాంపస్ లోఉన్నస్కిల్ ట్రైనింగ్ సెంటర్ ప్రస్తుతం పాఠశాల, కళాశాల డ్రాపవుట్లకు 5 విభిన్న కోర్సులలో దరఖాస్తులుకు ఆహ్వానం చేస్తుందని జి ఎం ఆర్. వరలక్ష్మీ ఫౌండేషన్ఓప్రకటనలో తెలిపింది. నిరుద్యోగ యువతకు ఉచితం. పురుషులకు. మహిళలకు, ఆహారం. వసతితో సహా శిక్షణ అందించ బడుతుంది. గెస్ట్ సర్వీస్ అసోసియేట్, ఆటోమొబైల్ రిపేర్, ఎక్స్కవేటర్ ఆపరేటర్, డ్రై వాల్స్ అండ్ ఫాల్స్ సీలింగ్ టెక్నీషియన్, మరియు వెల్డింగ్ అండ్ ఫ్యాబ్రికేషన్ టెక్నీషియన్ కోర్సులను 3 నెలల కోర్సుగా అందిస్తున్నారు. శిక్షణ కొరకు 18 నుంచి 28 సంవత్సరాలు వయస్సు ఉండిదారిద్ర్యరేఖకు దిగువన ఉన్న (బిపిఎల్) కుటుంబానికి చెందినవారు ఎస్ ఎస్ సి. పాస్/ ఫెయిల్ కనీస అర్హత కలిగి ఉండాలి. టెక్నికల్ ట్రైనింగ్‌తోపాటు, పాల్గొనే వారందరికీ స్పోకెన్ ఇంగ్లిష్. సాఫ్ట్ స్కిల్ ట్రైనింగ్‌కు జీఎంఆర్ వీ ఎఫ్ ప్రాధాన్యత ఇస్తుంది. వివిధ కోర్సుల్లో పరిమితసీట్లుఅందుబాటులోఉండటంతోకొత్తబ్యాచ్‌అడ్మిషన్లు ప్రారంభ మయ్యాయి. మరిన్నివివరాలకుఆసక్తిగలఅభ్యర్థు)లు 9912973086, 8985800102 నంబర్స్ పై సంప్రదించాలని సూచించారు.

అమ్మ మాట.. అంగన్వాడి బాట

నందిగామజూన్13 ప్రభాతవార్త: నందిగామమండల కేంద్రంలో షాద్నగర్ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అమ్మమాటఅంగన్వాడి బాట నిర్వహించడం జరిగింది. నందిగామ .1,3 వ సెంటర్లో ఇడిపిఓ ఉదయ, సూపర్వైజర్ లక్ష్మీ బాయి కిచెన్ గార్డెన్ అభివృద్ధి, పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహారం అందిస్తూ న్యూట్రిషన్ ప్రాధాన్యతను తెలియజేశారు. పిల్ల తల్లులు, పిల్లలు, అంగన్వాడి టీచర్లు ఫ్లెక్సీలతో ర్యాలీతీశారు. ఫ్రీ స్కూల్ పిల్లల వాళ్ళ ఇంటికి వెళ్లి అంగన్వాడి స్కూల్ కి పంపించమని తల్లుల గృహసందర్శనచేయడం జరిగింది అంగన్వాడికి వచ్చే ప్రీస్కూల్ పిల్లలకు రకరకాల కథల బుక్స్ ను ప్రదర్శించారు. అంగన్వాడికి స్కూల్ పిల్లలను పంపించాలని తల్లిదండ్రులను కోరారు.

బిజెపి ఎస్టిమోర్చా తాలుకా ఇన్‌చార్జిగా మోహన్‌సింగ్

షాద్‌నగర్, ప్రభాతవార్త, జూన్13: వికసిత్ భారత్ అమృత్ కాల్, నరేంద్రమోదీ 11 సంవత్సరాల ప్రభుత్వ పాలన అవగాహన సదస్సుల కోసం బీజేపీ రాష్ట్ర శాఖ అసెంబ్లీ వారీగా బీజేపీ ఎస్టీ మోర్చా ఇంచార్జీలను నియమించినట్లు బీజేపీ నాయకులు పేర్కొన్నారు. అందులో భాగంగానే షాద్‌నగర్ నియోజకవర్గం ఎస్టీ మోర్చా ఇంచార్జీగా విస్లావత్ మోహన్ సింగ్‌నునియమించినట్లు ఆయనఒకప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర ఎస్టీ మోర్చీ అధ్యక్షుడు కళ్యాణ్ నాయక్, బిజెపి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్యలకు ధన్యవాదాలు తెలిపారు.

బసవేశ్వర జయంతి పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వీరశైల సమాజం సభ్యులు

షాద్‌నగర్, ప్రభాతవార్త, జూన్13: ఈనెల16నమహబూబ్‌నగర్‌జిల్లా భూత్పూరులో నిర్వహించేబసవేశ్వర జయంతి వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను వీరశైవ సమాజం సభ్యులు శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగావీరశైవసమాజంఅధ్యక్షుడుబొబ్బిలి ప్రవీణ్ మాట్లాడుతూ బసవేశ్వర జయంతి వేడుకలకు ఉజ్జయిని జగద్గురు శ్రీసిద్ధిలింగ రాజదేశికేంద్రశివాచార్య మహాస్వామి మల్లికార్జున విశ్వరాజ శివాచార్య మహాస్వామి హాజరుకానున్నట్లు తెలిపారు. పెద్ద ఎత్తుననిర్వహించే ఈ ఆధ్యాత్మిక ఉత్సవానికి వీరశైవులు కుటుంబంతో పాటు తరలిరావాలని పిలుపునిచ్చారు. మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, పాలమూరు జిల్లాఅధ్యక్షుడు ముక్త శ్రీశైలం, గౌరవ అధ్యక్షుడు అగ్గనూరు బసవేశ్వర్, ప్రధాన కార్యదర్శి పట్వారిశ్రవణ్‌కుమార్, పట్నం సంతోష్‌కుమార్, సుంకువి శ్వం, మఠం రాజయ్య, సంగయ్య, చాట్లరమేష్, కిరణ్, ఫైనాన్స్ రాజు, కుమార్, గవయ్య, ప్రవీణ్, రాజేష్, గౌరీ శంకర్, వీరేశం పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు



లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్ అందజేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి.

యాలాల జూన్ 13, ప్రభాతవార్త : అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేసేబాధ్యతనాదనితాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి భరోసాఇచ్చారు. శుక్రవారంయాలాలమండలకేంద్రంలోప్రభుత్వం మంజూరు చేసినఎమ్మెల్యేచేతులమీదుగాఇందిరమ్మఇళ్ల పట్టాలను లబ్దిదారులకు పంపిణీచేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. యాలాల మండలంలో సుమారు 4వందలకుపైగాఇందిరమ్మ ఇండ్లుప్రభుత్వంమంజూరు చేసింది..కాంగ్రేస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమనిఎమ్మెల్యే పునరు ధ్ఘాటించారు. ఇండ్లపత్రాలనుపొందినలబ్దిదారులువెంటనేపనులు ప్రారంభించు కోవాలని ఎమ్మెల్యే సూచించారు. నాలుగు దశల్లోఇండ్లబిల్లులు ఇవ్వడం జరుగుతోందని ఆయన తెలిపారు. ప్రతి సోమవారం అధికారులు వచ్చిఇండ్లనిర్మా దశను అనుసరించి బిల్లులు చెల్లించడం జరుగుతోందని, పత్రాలు పొందిన లబ్దిదారులుసద్వినియోగంచేసుకొని గూడుకట్టుకోవాలని ఎమ్మెల్యే సూచించారు నాయకులు, ఇందిర్మకమిటి సభ్యులు, లబ్దిఆదులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు

షాబాద్, జూన్ 13, ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులు షాబాద్ మండలంలో కొనసాగుతున్నాయి. భూ భారతిచట్టం 2025 రెవిన్యూ సదస్సులో భాగంగాఎట్లఎర్రవల్లిగ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో సర్దార్ నగర్ మార్కెట్ చైర్మన్ పిసరీ సురేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని, ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలన్నారు. డిప్యూటీ తహసిల్దార్ మధు, కాంగ్రెస్ నాయకులు కుమ్మరి వేణుగోపాల్, జగన్మోహన్ రెడ్డి, మద్దూరి రాంచంద్రయ్య, మల్కి ప్రవీణ్, ఆవుల రాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అక్షరాభ్యాసం

విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న కొనమొల్ల శ్రీనివాస్

అక్షరాభ్యాసంచేయిస్తున్న తహసీల్దార్ గాయత్రి

పుస్తకాలు అందజేస్తున్న హెచ్ఎం రాజు, రాంప్రసాద్, ఎస్‌డి గౌస్

మేడ్చల్ అక్షర్యాభ్యాస కార్యక్రమంలో చిన్నారులు

శంషాబాద్. జూన్13. ప్రభాతవార్త: శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఆర్బీ నగర్‌లోనిప్రభుత్వపాఠశాలవిద్యార్థులకు వేదాన్షిఫౌండేషన్ చైర్మన్‌సాయి ఆధ్వర్యంలో పిరంగి బాలరాజ్ సహకారంతో బ్యాగ్‌లు జియోమెంట్రీక్ బాక్సులు, స్టెమ్‌సెల్స్ శుక్రవారంపంపిణీచేశారు. ప్రాథమికోన్నత పాఠశాలలోని దాదాపు65 మందివిద్యార్థులకువీటిని ఉచితంగా అందజేశారు. కార్యక్రమానికి 24వవార్డ్‌మాజీకౌన్సిలర్‌కోణమొల్లభారతమ్మటిఆర్ఎస్ లీగల్ సెల్‌నాయకుడు కోణమొల్లశ్రీనివాస్‌ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వపాఠశాలల్లోవిద్యా ప్రమాణాలు పెంపొందించడానికి విద్యార్థులను ప్రోత్సహించడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకురావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చిల్కమర్రి పరంధాములు, వేదాన్షి సంస్థ ప్రతినిధులు యాదయ్య, సురేష్, మహేష్, స్కూల్ ప్రిన్సిపాల్ జంగయ్య. రవి తదితరులు పాల్గొన్నారు.

దౌత్తాబాద్‌లో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం

దౌల్తాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:

దౌల్తాబాద్ మండలంలోని అల్లాపూర్ గ్రామంలో శుక్రవారంరోజు తాహసీల్దార్ గాయత్రి ఆధ్వర్యంలో ప్రభుత్వపాఠశాలలోచిన్నారులకుఅక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సునీల్, పంచాయితీ కార్యదర్శి ఈశ్వర్, ప్రధానోపాధ్యాయులు బాలరాజు, ఉపాధ్యాయులు ఉదయ్, అంగన్‌వాడి టీచర్ స్వప్న, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లో నాణ్యతగల్లవిద్య లభిస్తుంది : హెచ్ఎం రాజు

పూడూరులో..

పూడూరు, జూన్13, ప్రభాతవార్త : విద్యార్థులకు ప్రభుత్వ బడుల్లో నాణ్యతగల్ల విద్య లభిస్తుందని ప్రధానోపాధ్యాయులు రాజు, ఉపాధ్యాయులు రాంప్రసాద్‌లు పేర్కొన్నారు. శుక్రవారం పూడూరు మండలం పరిధిలోని కడుమూరు జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వ్యక్తులు ఉన్నత శిఖరాలకు ఎదిగినవారు ఎందరో ఉన్నారని గుర్తుచేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివేవిద్యార్థులకునాణ్యమైన ఉచితభోజన వసతితో పాటు మానసిక ోల్లాసంకోసం ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాల వంటివాటిని నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు విద్యను ప్రణాళికబద్ధంగా అభ్యసించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు ఎస్‌డి, గౌస్(బబ్బు), వెంకటస్వామిగౌడ్, ఉపాధ్యాయులునువానయ్య, షఫి , జ్ఞానేశ్వరి, స్వాతి పాల్గొన్నారు.

మేడ్చల్ ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

మేడ్చల్, జూన్13, ప్రభాతవార్త ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మేడ్చల్ పట్టణంలోని రైల్వే స్టేషన్ ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం కన్నుల పండుగగా జరిగినది.

ఈ సంవత్సరం కొత్తగా ఒకటో తరగతిలో చేరిన 22 మంది చిన్నారులకు మేడ్చల్ ఎంఈఓ శంకరయ్య, జిల్లా పరిషత్ బాయ్స్ మేడ్చల్ క్లస్టర్ హెడ్మాస్టర్ పద్మనాభం, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజి రెడ్డి అక్షర్యాబ్యాసం చేయించారుజ. ఏ ఏపి సి చైర్మన్ శ్రీమతి జ్యోతీశ

టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి ఆలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు

ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న దృశ్యం

షాద్‌నగర్, జూన్ 13, ప్రభాతవార్త:
పట్టణంలోని జానంపేట ఆంజనేయస్వామి ఆలయంలో తిరుమల తిరుపతి దేవస్థానంవారి హిందూధర్మప్రచారపరిషత్ మహబూబ్‌నగర్ ఇంచార్జి రామాచారి ఆధ్వర్యంలో నాలుగురోజుల కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. నాగులురోజుల పాటు భగవద్గీత, కుంకుమార్చన, రామాయణం, ఉపన్యాసం కార్యక్రమాలతో పాటు ఆంజనేయస్వామి భజనమండలి, బ్రహ్మంగారి భజనమండలి వారిచే కీర్తనలు కొనసాగనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కానుగు అంతయ్య, నక్క నర్సింహులు, నర్సింహ్మ, జంగం మల్లేష్, భూషం శ్రీను, గుళ్లపల్లి జగన్, వీరాచారి, జుట్టు బాలరాజ్, చెట్ల జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనులు ప్రారంభం

సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న నాయకులు

జిల్లెడు చౌదరిగూడెం, జూన్ 13, ప్రభాతవార్త:
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని రావిర్యాల గ్రామంలో శుక్రవారం ఎస్సీ కాలనీలో సిసి రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని కాలనీలు శుభ్రంగా ఉండాలనే ఉద్యేశ్యంతో ప్రభుత్వం సిసి రోడ్లు మంజురు చేస్తుందని అన్నారు. ఇందులో భాగంగా ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో గ్రామంలో సిసి రోడ్డు పనులు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాజీసర్పంచ్ శివకుమార్, నీలయ్య, జగన్, కృష్ణ, శివ, మహేష్, వెంకటయ్య, నర్సింహులు పాల్గొన్నారు.

నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

-జిల్లా ఎస్పి కె.నారాయణరెడ్డి

ఆన్‌లైన్ శిక్షణ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న జిల్లా ఎస్పి నారాయణరెడ్డి

వికారాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:
నూతన నేర, న్యాయ చట్టాలపై ప్రతి పోలీస్ అధికారికి సంపూర్ణ అవగాహన ఉండాలని జిల్లా ఎస్పి కె.నారాయణరెడ్డి అన్నారు. డిజిపి కార్యాలయం వారి ఆదేశాల మేరకు, ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పద్ధతిలో రాష్ట్రంలోని పోలీసుశాఖవారికి తెలంగాణరాష్ట్ర పోలీసు అకాడమీవారిచే భారతీయ న్యాయసంహితలో కొత్త చేర్పులపై సున్నితత్వం అనే అంశంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం జిల్లా ఎస్పి కె.నారాయణరెడ్డి జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రంలో వికారాబాద్ జిల్లా పోలీస్ అధికారుల కోసం ఆన్లైన్‌లో ఏర్పాటుచేసిన ఒకరోజు శిక్షణాకార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ, కొత్తగా ప్రవేశపెట్టిన భారతీయ న్యాయసంహిత, భారతీయ నాగరిక్ సురక్షాసంహిత, మొదలైన చట్టాలపై ప్రతి పోలీస్ అధికారికి పూర్తి అవగాహన ఉండాలని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, నేరవిచారణ ప్రక్రియ ను వేగవంతం చేయడం, పారదర్శకత ను పెంచడం వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిటిసి డిఎస్‌పి శ్రీనివాసులు, పరిగి డిఎస్‌పి శ్రీనివాస్, సిఐ లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

మంత్రి వివేక్ వెంకట్ స్వామిని కలిసిన ఆంజనేయులుగౌడ్

నర్సాపూర్ జూన్ 13, ప్రభాతవార్త: కార్మిక మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని శుక్రవారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రిగా గడ్డం వివేక్ వెంకట్ స్వామి నియమితులైనందున మెదక్ జిల్లా అభివృద్ధిలో ముం దంజలో ఉంటుందన్న అభిప్రాయాన్ని ఆంజనేయులుగౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు రెడ్డిపల్లి అశోక్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జునపల్లిలో తీరిన మంచినీటి సమస్యమునిపల్లి,

జూన్ 13(ప్రభాతవార్త):
మండలంలోని మల్లికార్జునపల్లిలోని నూతన కాలనిలో ఏర్పడ్డ మంచి నీటి సమస్య తీరడంతో గ్రామస్థుల హర్షం వ్యక్తం చేశారు. గతంలో తాము ఎదుర్కోంటున్న మంచి నీటి సమస్యను మంత్రి దామోదర్ దృష్టకి తీసుకువెళ్లడంతో ఆయన స్పందించి మంచి నీటి సమస్య తీరుస్తానని హామి ఇచ్చారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కాలనీలో బోరు వేయించి తమ దాహర్తి తీర్చారని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు శుక్రవారం నాడు బోరు మోటరు బిగించి కాలని వాసులకు మంచి నీటిని వదిలి ఆనందం వ్యక్తం చేస్తూ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి కార్యదర్శి తులసి, మాజీ ఉపసర్పంచ్ విఠల్‌రెడ్డి, ఎఎంసి డైరెక్టర్ మహేష్‌కురుమ, నాయకులు కృష్ణ, విష్ణు, గురివి, గ్రామ పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతు సదస్సుతో రైతుల వద్దకు ప్రభుత్వం: తహసీల్దార్

గుమ్మడిదల, జూన్ 13(ప్రభాతవార్త):
భూభారతి చట్టాన్ని అమలు చేస్తు న్నామని తహసిల్దార్ పరమేశం అన్నారు. గురువారం గుమ్మడిదల మున్సి పాలిటీ పరిధిలోన బొంతపల్లి వార్డు కార్యాలయంలో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు ఉన్న ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని క్షేత్రస్థాయిలో పరిశీలించి విచారణ చేసి ప్రభుత్వ నిబంధన ప్రకారం సమస్యలను పరిష్కరిస్తామన్నారు. భూ భారతి చట్టం రైతులకు ఒక వరం లాంటిదని భూ సమస్యలు ఉన్న రైతులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించి ప్రతి దరఖాస్తు పరిశీలించి పరిష్కార మార్గానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వీరేశం, ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ ఐ పవన్, స్థానిక తాజా మాజీ ప్రజా ప్రతినిధులు సురభి నాగేందర్ గౌడ్, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, ఆలేటి సంజీవరెడ్డి, సద్ది విజయభాస్కర్ రెడ్డి, పొన్నబోయిన వేణు ,ఉప్పునూతల అశోక్ గౌడ్ ,సురభి వినోద్ గౌడ్, ఇప్ప వినోద్, నాగేష్ గౌడ్, కావలి శంకర్ ,శ్రీ చూర్ణం చక్రపాణి నల్ల మహేష్ గౌడ్, బిక్షపతిరెడ్డి, సప్పటి మహేష్, మోహన్, మొగుళ్ల పెంటయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బీహార్ ప్రజాప్రతినిధులకు ప్రామాణిక శిక్షణ



కార్యక్రమంలో పాల్గొన్న బీహార్ ప్రజాప్రతినిధులు, తదితరులు

అత్తాపూర్, జూన్ 13, ప్రభాతవార్త:
గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ జాతీయ సంస్థ (ఎన్ఐఆర్‌డిపిఆర్) రాజేంద్రనగర్ క్యాంపస్‌లో బుధవారం బీహార్‌రాష్ట్రంలోని గ్రామపాలన నాయకుల కోసం మూడురోజుల ప్రామాణిక శిక్షణ అవగాహన పర్యటన కార్యక్రమాన్ని డా.అంజన్‌కుమార్‌భాంజా, పంచాయతీరాజ్, వికేంద్రీకృతప్రణాళిక, సామాజిక సేవల ప్రధానకేంద్రం (సిపిఆర్‌డిపి, ఎస్ఎస్‌డి) ఎన్ఐఆర్‌డిపిఆర్‌లో అసోసియేట్ ప్రొఫెసర్ అధిపతి, ఇతర ప్రముఖ అధ్యాపకులతోకలసి ప్రారంభించారు. ఈకార్యక్రమానికి డా.చిన్నిదురై, డా. ప్రత్యుష్ణపట్నాయక్, డా.అరుణజయమణి, మిస్టర్ అజిత్‌కుమార్‌సింగ్, తెలంగాణలోని కడ్తాల్ గ్రామ పంచాయతీకి మాజీసర్పంచ్ అయిన జి.లక్ష్మీనం సింహారెడ్డి హాజరైయ్యారు. అంజన్‌కుమార్‌భాంజా మాట్లాడుతూ...పంచాయతీరాజ్ ఉత్తమ పాఠశాల (ఎస్ఓఈపిఆర్) ద్వారా దేశవ్యాప్తంగా గ్రామ పంచాయతీలను బలోపేతంచేయాలన్న ఎన్ఐఆర్‌డిపిఆర్ కట్టుబాటును వివరించారు. అవార్డుసంస్థ అందించే నిరంతర శిక్షణ కార్యక్రమాలు, ఈఎనేబుల్‌మెంట్ ప్రోగ్రాములు, ఈగ్రామ్ ప్రశిక్షణ వేదికలు, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక మార్గదర్శకాలను వివరించారు. పంచాయతీరాజ్‌సంస్థలు సస్టెయిన బుల్ డెవలప్‌మెంట్ గోల్స్ సాధనలో కీలకపాత్ర పోషిస్తున్నాయని, వాటర్‌షెడ్ మేనేజ్‌మెంట్, అఫారెస్టేషన్, పునరుత్పత్తి శక్తివినియోగం, వికేంద్రీకృత ప్రణాళికవంటి వినూత్నచర్యల ద్వారా అభివృద్ధికి దోహదపడతాయని వివరించారు. ఈ మూడురోజుల శిక్షణ కార్యక్రమం జూన్ 14 వరకు కొనసాగనుంది. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని తూప్రాన్ మండలంలోని మల్కాపూర్ జిపి, శంషాబాద్ మండలంలోని ముచింతల్ జిపి, నారుఖూడా జిపి, ఆంధ్రప్రదేశ్‌లో నంద్యాల జిల్లాలోని పాండురంగపురం జిపి, కర్నూల్ జిల్లాలోని పెద్దటేకూరు పసుపుల జిపిలకు పర్యటనలు నిర్వహించనున్నారు. ఈఫీల్డ్‌విజిట్లు పాలకులకు మోడల్ గ్రామాల పాలన విధానాలపై ప్రత్యక్ష అవగాహన, ఉత్తమ పద్ధతులపై అనుభవజ్ఞానం కలిగించేందుకు ఉద్దేశించబడ్డాయి. కార్యక్రమాన్ని ఎన్ఐఆర్‌డిపిఆర్ అధ్యాపకుల సమన్వయంతో, తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మద్దతుతో నిర్వహిస్తున్నారు. బీహార్ ప్రతినిధి బృందం తమ స్వగ్రామాలలో స్థిరమైన అభివృద్ధిని సాధించేందుకు అవసరమైన అమలు చేయదగిన పరిజ్ఞానాన్ని పొందడం ద్వారా గ్రామస్థాయి ప్రజాస్వామ్య పాలనను బలోపేతం చేయాలన్న లక్ష్యాన్ని ఈకార్యక్రమం ముందుంచుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీహార్ ప్రభుత్వ గ్రామ పంచాయతీలకు చెందిన 89 మంది ముఖీయులు(గ్రామపంచాయతీ అధ్యక్షులు), బీహార్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ నుండి వచ్చిన ముగ్గురు యువ నిపుణులు కలిపి మొత్తం 92 మంది పాల్గొన్నారు.

భూసమస్యలకు శాశ్వత పరిష్కారం భూభారతి చట్టం

-తహసీల్దార్ శ్రీనివాస్

భూభారతి రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాస్

కోట్‌పల్లి, జూన్ 13, ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ చట్టంలో ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కోట్‌పల్లి మండలపరిధిలోని మోత్కుపల్లిగ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. రైతులకు భూసమస్యలులేకుండా తమహక్కులు రిజిస్టరు చేసుకునే అవకాశం ఈచట్టం కల్పిస్తుందన్నారు. ఈ భూభారతి రెవెన్యూ సదస్సును ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో మొత్తం 21 దరఖాస్తులు రావడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ యూనుస్, ఆర్ఐ భాగ్యలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్స్ బాల్‌రాజు, సతీష్, రికార్డు అసిస్టెంట్స్ రాజు, జగదీష్, కంప్యూటర్ ఆపరేటర్ జగదీశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అవగాహన కార్యక్రమానికి విశేష స్పందన

-మోసాల నివారణకు ప్రజల్లో ఆర్థికవిజ్ఞానం అత్యవసరం

అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ బాలాజీ

కొత్తూరు, జూన్ 13, ప్రభాతవార్త:
కొత్తూరు పురపాలక సంఘం పాత కార్యాలయం వద్ద శుక్రవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పరిధిలోని స్వయంసహాయసంఘాల సభ్యులకు ఆర్థికరంగానికి సంబంధించిన ప్రాథమిక జ్ఞానం, బ్యాంకింగ్‌సేవలు, డిజిటల్‌లావాదేవీల ప్రాధాన్యత, మోసాల నివారణపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మున్సిపల్‌కమిషనర్ ఎన్.బాలాజీ మాట్లాడుతూ ప్రజల్లో ఆర్థిక అక్షరాస్యత పెరగడం వల్ల వారు మోసాలకు గురికాకుండా, ఆర్థికంగా స్థిరపడే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జె.కరుణ సుదర్శన్ గౌడ్, బాబూలాల్ చౌదరి, ఎస్‌బిఐప్రతినిధులు, మున్సిఫ్‌వార్డు ఆఫీసర్లు, మెప్మాసిబ్బంది, వివిధ స్వయంసహాయకసంఘాల సభ్యులు, మున్సిపల్‌సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

శంషాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:
శనివారం ఉదయం 10గంటలనుండి మధ్యాహ్నం 2గంటల వరకు 11కెవి శంకరాపురం అగ్రికల్చర్ ఫీడర్, 11కెవి పెద్దషాపూర్ ఇండస్ట్రియల్ ఫీడర్లు. మధ్యాహ్నం 2గంటలనుండి సాయంత్రం 6గంటలవరకు 11కెవి పెద్దషాపూర్ అగ్రికల్చర్ ఫీడర్, ముచ్చింతల్ అగ్రికల్చర్ ఫీడర్లలో విద్యుత్‌సరఫరా నిలిపివేయడం జరుగుతుందని శంషాబాద్ ఏడిఈ ఆపరేషన్స్ రమేష్, పెద్దషాపూర్ ఏఈ సురేష్‌రెడ్డి తెలిపారు. మెయింటెనెన్స్, చెట్లనరికివేత కారణంగా ఆయా ప్రాంతాలలో విద్యుత్ గమనించి సహకరించాలని సూచించారు. ఉదయంపూట పెద్దషాపూర్, ఘాన్సి మియగూడ, గండిగూడ, ఆటోనగర్‌ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం అల్లికోల్‌తండా మదన పల్లిగ్రామాలలో సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ప్రకటించారు.

ఉన్నతశిఖరాలకు చేరాలంటే విద్యతోనే సాధ్యం

కేశంపేట, జూన్ 13, ప్రభాతవార్త:
జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరాలంటే విద్యా దశని కీలకమని కేశంపేట తాజా మాజీ జడ్పిటిసి విశాలశ్రవణ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కేశంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రత్యేక విద్యా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తాజా మాజీ జెడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం ఎంతో కీలకమని ఆమె అన్నారు. ఈకార్యక్రమంలో ఏంఈఓ చంద్రశేఖర్, ఇంచార్జీ ఎంపిడిఓ కిష్టయ్య, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు విద్యావతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు సీతారామ్, అపర్ణ, స్వప్న, లోకేశ్వరి, మాజీ సర్పంచులు శ్రీధర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నాయకులు కర్ణాకర్‌రెడ్డి, అనసూయ, ఐసీడీఎస్ సూపర్ వైజర్ దివ్య సింగ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి విద్యావతి, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులతల్లిదండ్రులు, గ్రామపెద్దలు, విద్యాసంరక్షణ కమిటీసభ్యులు పాల్గొన్నారు.

రైతుబంధు కోసం దరఖాస్తు చేసుకోండి

కంగ్టి, జూన్ 13, ప్రభాతవార్త:
జూన్ 5వ తేదీవరకు కొత్తగా పట్టాపాసు పుస్తకం పొందిన రైతులు రైతు భరోసాకు ధరఖాస్తులు చేసుకోవాలని వ్యవసాయ అధికారి వి.హరీష్ పవార్ తెలిపారు. ఈ నెల 20వ తేదీవరకు రైతులు తమ ఆధార్‌కార్డు, పట్టా పాసుపుస్తకం, బ్యాంక్ ఖాతా వివరాలు జిరాక్సు పత్రాలతో ధరఖాస్తులను పూర్తి చేసి సంబంధిత క్లస్టర్ ఏఈఓలకు అందచేయాలి ఏఓ హరీష్ పవార్ మండల రైతులకు సూచించారు.

పుస్తక పఠనం మేధోశక్తిని పెంపొందిస్తుంది

-షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

గ్రంథాలయానికి పుస్తకాలను అందజేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, జూన్ 13, ప్రభాతవార్త:
పుస్తకపఠనం మేధోశక్తిని పెంపొందిస్తుందని, మంచిపుస్తకాలు మన ఆలోచనా పరిధిని పెంచుతాయని, మంచి ఆలోచనలుకలిగిస్తాయని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగసంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని గ్రేడ్1 గ్రంథాలయానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వయంగా రూ.25 వేల విలువైన పుస్తకాలను గ్రంథాలయానికి అందజేశారు. గ్రంథాలయ అభివృద్ధికమిటీ చైర్మన్ మదన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈకార్యక్రమానికి మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ మహ్మద్ అలీఖాన్‌బాబర్, పార్టీ పట్టణశాఖ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, రాష్ట్ర గిరిజనవిభాగం కోఆర్డినేటర్ రఘునాయక్, గ్రంథాలయ అభివృద్ధికమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ, అభివృద్ధిచెందిన దేశాలలో పుస్తకపఠనం చేసేవారి సంఖ్య ఎక్కువగా ఉంటుందని, పుస్తక పఠనం వలన ఒత్తిడిదరిచేరదని, ఆయుష్షు పెరుగుతుందని పరిశోధనల్లో తేలిందని అన్నారు. కానీ నేటియువత స్మార్ట్‌ఫోన్ల మాయలోపడి పుస్తకపఠకాన్ని అటకెక్కిస్తున్నారని, కానీ పుస్తకాలు జ్ఞాన ప్రదాతలని, నిజమైన నేస్తాలని తెలుసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయకమిటీ ప్రధానకార్యదర్శి క్యూసెట్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బాలరాజ్, వీరేశం, కోశాధికారి రవిగౌడ్, సహాయ కోశాధికారి కత్తి చంద్రశేఖరప్ప, జాయింట్ సెక్రెటరీ చంద్రశేఖర్, డైరెక్టర్లు శివరాములుయాదవ్, ఆలోనిపల్లి రాజు, రవినాయక్, జుట్టు అనిల్, కృష్ణారెడ్డి, అనిల్‌యాదవ్, సింగపాగ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సిసిటివిలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

-జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

పోలీస్ స్టేషన్లో రికార్డులు పరిశీలిస్తున్న ఎస్పి నారాయణరెడ్డి

కుల్కచర్ల, జూన్ 13, ప్రభాతవార్త:
సిసిటివిలపై ప్రజలకు అవగాహన కల్పించి వాటిని ఇన్‌స్టలేషన్ చేసుకునే విధంగా సంసిద్ధం చేయాలని జిల్లా ఎస్పి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం వికారాబాద్‌జిల్లా కుల్కచర్ల పోలీస్‌స్టేష న్‌ను సందర్శించి రికార్డుల ం పరిశీలించారు. సిబ్బంది బాగోగుల ం అడిగి తెలుసుకుని ఎస్పి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. గేమింగ్, గంజాయి, అక్రమ ఇసుకరావాణా, పిడిఎస్ రైస్ రవాణా ను పూర్తిగా అరికట్టాలని సిబ్బందిని ఆదేశించారు. అటువంటి వారిపై కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు కుల్కచర్ల పోలీస్ పనితీరు బాగుందని ముందుముందు ఇలాగే కొనసాగాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో కుల్కచర్ల ఎస్ఐ, సిబ్బంది ఉన్నారు.

కందిలో అంగన్‌వాడి బడిబాట

కంది, జూన్ 13, ప్రభాతవార్త:
మండల కేంద్రమైన కందిలోని 1, 2 అంగన్‌వాడి కేంద్రాల్లో శుక్రవారం అమ్మమాట అంగన్‌వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి ఆవరణలో మొక్కలు నాటి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. చిన్నారులకు ఆట పాటలతో విద్య బోధన చేయడంతో చిన్నారులు హుషారుగా అంగన్‌వాడి కేంద్రాలకు చేరుకుంటారని అజి ఫౌండేషన్ బాధ్యులు ప్రదీప్ గుర్తు చేశారు. ఇంట్లోని ప్రతి ఒక్కరు (ఆడ, మగ) విద్యను అందుకోవాల్సిన అవసరం ఉందని, విద్యతోనే సమాజంలో గుర్తింపు వస్తుందన్నారు. కార్యక్రమంలో కంది పిహెచ్‌సి డాక్టర్ సాయి శంకర్, వైద్య సిబ్బంది వెంకటలక్ష్మి, యాదగిరి, పంచాయితీ కార్యదర్శి కవిత, మండల యూత్ అధ్యక్షులు శ్రీరామ్, ఎఎన్ఎం, ఆశా వర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు ఆర్ శోభారాణి, పి రేణుక, రాధ, డి వీరమణి, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

చిన్నారులతో ఎంఈఓ అక్షరాభ్యాసం

నాగల్‌గిద్ద, జూన్ 13, ప్రభాతవార్త: మండల పరిధిలోని శేరిదామర్‌గిద్ద యుపిఎస్ పాఠశాలలో శుక్రవారం మండల విద్యాధికారి మన్మథ కిషోర్ చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణపతి చౌహన్, ఉపాధ్యాయులు, సిబ్బంది లక్ష్మణ్, వెంకటలక్ష్మి, రాజ్ కు మార్, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

నేడు లబ్దిదారులకు చెక్కుల పంపిణీ

న్యాల్‌కల్, జూన్ 13, ప్రభాతవార్త: ఈ నెల 14వ తారీఖున మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమం జహీరాబాద్ పట్టణంలోని గౌరీ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో అందచేస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఉదయం 11 గంటలకు పంపిణి కార్యక్రమం ప్రారంభం అవుతుందని, లబ్దిదారులు సకాలంలో కార్యక్రమానికి చేరుకుని చెక్కులు అందుకోవాలని శ్రీనివాస్‌రెడ్డి సూచించారు.

బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలి: ఎంపిడిఓ పాండు

అక్షరాభ్యాసం చేయిస్తున్న ఎంపిడిఓ పాండు, విద్యాధికారి సాయిరెడ్డి

పూడూరు, జూన్ 13, ప్రభాతవార్త:
బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలని ఎంపిడిఓ పాండు, మండల విద్యాధికారి సాయిరెడ్డి అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పూడూరు మండలం పరిధిలోని కంకల్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యతగలవిద్యను అందించే ప్రభుత్వ బడుల్లో పిల్లలను చేర్పించాలన్నారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య విద్యార్థులకు ఓనమాలు దిద్దించి సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈసందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, ఏకరూప దుస్తులను అందజేసిన ఈ కార్యక్రమంలో నాయుడు, రవీందర్‌ల ఆర్థికసాయంతో విద్యార్థులకు పలకలను అందజేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పుష్ప, ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, చంద్రశేఖర్, ఎఎపిసి చైర్మన్ సోనీ, ప్రమీల, రాజు, పంచాయతీ కార్యదర్శి జహంగీర్, ఏపిఎం బందయ్య, సిఆర్పి జంగయ్య విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పురాతన దేవాలయాల నిర్మాణానికి దాతలు ముందుకు రావాలి

-చేవెళ్ల మల్లన్న గుడికి 30 లక్షల రూపాయలు విరాళం అందజేత
-చేవెళ్ల మాజీ ఎంపిటిసి గుండాల రాములు పిలుపు

30లక్షల రూపాయల విరాళంను అందజేస్తున్న సహకారసంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, సమత, మాజీసర్పంచ్ బండారి శైలజఆగిరెడ్డి

చేవెళ్ల, జూన్ 13, ప్రభాతవార్త:
పురాతన దేవాలయాల నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని చేవెళ్ల మాజీ ఎంపిటిసి గుండాల రాములు పిలుపునిచ్చారు. శుక్రవారం చేవెళ్ల మల్లన్న గుడి నిర్మాణానికి చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, సమత, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డిలు 30 లక్షల రూపాయలను చెక్కును అందజేశారు. ఈసందర్భంగా చేవెళ్ల మాజీ ఎంపిటిసి గుండాల రాములు మాట్లాడుతూ చేవెళ్ల మల్లన్న గుడి నిర్మాణానికి గతంలో చేవెళ్ల సహకారసంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, సమత, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజఆగిరెడ్డిలు నగదురూపంలో ఇచ్చారని, ప్రస్తుతం మొత్తం చెల్లించినందుకు మల్లన్న వారి కుటుంబాలను చల్లగా చూడాలన్నారు. దేవర వెంకట్‌రెడ్డి, సమత, బండారి శైలజ ఆగిరెడ్డిలకు మల్లన్న గుడి కమిటీసభ్యులు ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని, వారు చేసినసేవలు చేవెళ్ల ప్రజలు మర్చిపోలేరన్నారు. విరాళం అందజేసిన దేవర వెంకట్‌రెడ్డి, సమత, బండారి శైలజఆగిరెడ్డిలను అలయ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చేవెళ్ల సహకారసంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, సమత, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మద్దెల శ్రీనివాస్, మల్లన్న గుడి కమిటీ సభ్యులు గుత్తి మల్లేష్, గుత్తి నర్సింలు, మహేందర్, ఉమ్మెంతాల అంజయ్య, టేకులపల్లి మల్లేష్,